అనుదినం... జనస్వరం

ఉమ్మడి ఆదిలాబాద్

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సంచిక

TELANGANA FORMATION DAY

8 పేజీలు | శుక్రవారం 02 జూన్ 2023 | www.navatelangana.com

సకల జనులు ఏకమై..స్వరాష్ట్రం సాధించి..!

ఆదిలాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద దీక్షలు ఉద్యోగులు(ఫైల్)





వివరాలు 2లో...

ఆదిలాబాద్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం వద్ద దీక్షలు చేస్తున్న యువకులు(ఫైల్)

ఊరు వాడ ఏకమైంది.. కులం, మతం దూరమైంది. అందరికీ ఒక్కటే శపథమైంది.. తెలంగాణ సాధించడం. ఆనాడు సకల జనులు ఏకమై సుదీర్ఘకాలం సాగించిన సమరంలో చివరకు ఉద్యమం విజయం సాధించింది. ప్రజల చిరకాల వాంఛ ఫలించింది. స్వరాష్ట్రం మన సొంతమైంది. ఈ సమరంలో ఎదురైన అనేక సంఘటనలు ..అనేక ఘట్టాలు చరిత్రలో లిఖించబడ్డాయి. జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా సాగించిన ఉద్యమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన 27మంది ఆత్మబలిదానం చేయడం వారి కుటుంబాలకు తీరని దుఖాన్ని మిగిల్చింది. ఈ అలుపెరగని పోరాటంలో చివరకు జనమే విజయం సాధించారు. ప్రత్యేక రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేండ్లు పూర్తయింది. శుక్రవారం నుంచి పదేండ్లలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలో సాగించిన సమరం..అనాటి జ్ఞాపకాలపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

- నిరసనలు..నిరవధిక దీక్షలతో సాగిన సమరం
- తెలంగాణ కోసం 27మంది ఆత్మబలిదానం
- ఉద్యమంలో ఉమ్మడి జిల్లాది ప్రత్యేక స్థానం

దశాబ్ది వెలుగులు!

ఒకప్పటి విధ్వంసానికి
ఇప్పటి వికాసానికి నేనే ప్రత్యక్ష సాక్షిని
ఎన్ని అవమానాలు
ఎన్ని వెక్కిరింతలు
ఎన్ని సార్లు అస్థిత్వ హననాలు
చావో రేవో తేల్చుకునేందుకే
సకల జనులు సమ్మెకట్టింది!
గాంధీ మార్గమే
శాఖోప శాఖలుగా చీలి
నిరసనలు వంటావార్పులై
సాగర భేరి సమరోత్సాహాన్ని ప్రదర్శించింది!
ఎన్ని కుట్రలు ఎన్ని కుతంత్రాలు
భగ్నం ఎలా చేయాలో లోకానికి
ఈ మట్టి నేర్పిన సరి కొత్త పాఠమది!
పోరు బాట పట్టిన తెలంగాణకు
త్యాగాలు కొత్త గాదు
మరణించిన వారు
చావు నోట్లో తల దూర్చిన వారు
వలస పాలన విముక్తిని కలగన్నందుకే
ఇప్పటి ఈ వెలుగులు ఈ జిలుగులు!
స్వీయ పాలన దశాబ్దంలోకి అడుగేయక మునుపే
కరువు కాటకాల్లేవు దాహంతో అల్లాడిన వార్తల్లేవ్
రైతుల ఆత్మహత్యల్లేవ్ ఆకలి చావుల్లేవ్
తెలంగాణంతా చెరువులు కుంటలు
జల కళతో మురిసిపోతున్నాయి
నదీ నదాలు పంట పొలాల్లో
జీవన్ముక్తిని పొందుతున్నాయి
ప్రతి పల్లె ఆకు పచ్చని లోయయై
వలస బతుకులకు చరమ గీతం పాడుతున్నాయి!
చదువులు ఆరోగ్యం జీవనావకాశాలు
ఒక్కటేమిటి సమర్థులకు సమస్త దారులు
తలుపులు తెరచి ఆహ్వానిస్తున్నాయి!
ఆకలికి అలమటించిన ఈ నేల
దేశానికి దాన్యాగారమై
అభయ హస్తం అందిస్తున్నది!
ఈ దశాబ్ది వెలుగులు
దేశమంతా విస్తరిస్తుంటే
అమ్మకాలకు అలవాటు పడ్డ నేతలారా
చూస్తూ ఉండండి చీకట్లో కలిసిపోతారు!!

కోట్ల వెంకటేశ్వర రెడ్డి
9440233261

సకల జనులు ఏకమై..స్వరాష్ట్రం సాధించి..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని భరించలేక.. స్వరాష్ట్ర పాలనతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మినం జనం ఉద్యమమే ఊపిరిగా పోరాటం సాగించారు. మలిదశ ఉద్యమంలో సుమారు పదేండ్లకుపైగా అలుపెరగని పోరాటం చేపట్టారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బీ విశ్రాంతి భవనం ఎదుట ఏకంగా 1565 రోజుల పాటు నిరవధిక దీక్షలు సాగించారు. ఉద్యమ కారులకు మద్దతుగా రోజూ గ్రామాలు, పట్టణాల నుంచి జనాలు వచ్చి ఈ దీక్షలో కూర్చొని సంఘీభావం తెలిపారు. ఉద్యమ నాయకుడిగా ప్రస్తుత ముఖ్యమంత్రి కేసీఆర్తో పాటు వివిధ పార్టీల అగ్రనాయకులు బండారు దత్తాత్రేయ, మంత్రులు కేటీఆర్, హరీష్రావు, అప్పటి ఐకాస కన్వీనర్ కోదండరాం, విజయశాంతి వంటి వారు ఈ దీక్షా శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. రోజువారీగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరసన ప్రభుత్వానికి నిరసన తెలిపారు. అప్పటి తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి(ఐకాస) ఇచ్చిన పిలుపు మేరకు వివిధ కార్యక్రమాలు చేపడుతూ ఉద్యమాన్ని ఉదృతం చేశారు. ఇప్పటి జిల్లా కేంద్రాలైన నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్తో పాటు ఇతర పట్టణాలు, మండల కేంద్రాల్లోనూ నిరవధిక దీక్షలు కొనసాగాయి. కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా అన్ని వర్గాలు కలిసి పనిచేశారు.

సకల జనుల సమ్మెతో ఉధృతం

తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో సకల జనుల సమ్మెది కీలక పాత్ర. టీజీఓ, టీఎన్జీఓ ఉద్యోగ సంఘాలతో పాటు వివిధ ఉపాధ్యాయ, ఆర్టీసీ, విద్యుత్ రంగం తదితర సంఘాలు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సమయంలో ప్రభుత్వ కార్యాలయాలు పెన్డౌన్ పాటించాయి. సుమారు 42 రోజుల పాటు సాగిన ఈ ఉద్యమంతో రాష్ట్ర ఆవిర్భావానికి భీజం పడిందిన చెప్పవచ్చు. కలెక్టరేట్ వద్ద ఉద్యోగస్తులు అందరూ నిరవధిక దీక్షకు దిగారు.వీరికి ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ఇచ్చారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు ఎడ్లబండ్లపై స్వచ్ఛందంగా తరలివచ్చి సంఘీభావం తెలిపి ఉద్యమానికి మద్దతునిచ్చారు. ఆ సమయంలో రోడ్డు మీదనే వంట వార్పు చేపట్టారు. రోజూ వివిధ రూపాల్లో చేపట్టిన ఉద్యమం స్వరాష్ట్ర కాంక్ష సాధించేందుకు దోహదం చేసింది.

27మంది ఆత్మబలిదానం

తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా సాగిన ఉద్యమంలో ఉమ్మడి జిల్లాకు చెందిన అమరవీరులు ఆత్మబలిదానం చేయడం అందరిని కలిసివేసింది. తెలంగాణ ఇవ్వాలని ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా 27మంది రాష్ట్ర సాధన కోసం మరణించి అమరవీరులయ్యారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వం అమరవీరుల కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంది. వీరి కుటుంబాలకు రూ.10లక్షల చొప్పున ఆర్థిక సాయం చేయడంతో పాటు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి గౌరవించింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అమరుల కుటుంబ సభ్యులను ఘనంగా సత్కరించింది. అమరవీరుల స్మారకార్థం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్బీ విశ్రాంతి భవనం ఎదుట అమరవీరుల స్థూపాన్ని నిర్మించారు. ప్రతి ఏటా రాష్ట్ర ఆవిర్భావం రోజున ఈ స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి వారిని గుర్తు చేసుకుంటారు.

రాష్ట్రంలో పరిపూర్ణమైన అభివృద్ధి

టీఎస్పీఎస్సీ మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



"రాష్ట్రంలో పరిపూర్ణమైన అభివృద్ధి జరుగుతున్నది...సహజ వనరులను వినియోగించుకుంటున్నారు..ప్రజలతో మమేకమైతే మరిన్ని సమస్యలు తెలుస్తాయి..కొత్త జిల్లాలతో పరిపాలన క్షేత్రస్థాయికి వెళ్లే ఆస్కారం.. ఏ ప్రభుత్వమైన విధానాలను పరిస్థితులకు అనుగుణంగా సమీక్షించుకుంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయి..టీఎస్పీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు కొంత ఆలస్యమైనా న్యాయం జరుగుతుందని" తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్పీఎస్సీ)మాజీ చైర్మెన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు, పరిశ్రమలతో ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి బి.బసవపున్నయ్యతో రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన, పథకాలు, పరిస్థితులు, ఫలితాలపై ఇంటర్వ్యూ ఇచ్చారు.

ప్రశ్న: బీఆర్ఎస్ సర్కారు తొమ్మిదేండ్ల పరిపాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరాయంటారా ?

జవాబు: అవును. సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధివైపు పయనిస్తున్నది. ఆయా రంగాల పునరావిష్కరణకు చోటుచేసుకుంటున్నది. సహజ వనరులను వినియోగిస్తూ ముందుకు పోతున్నారు. భారీ సాగునీటి ప్రాజెక్టులతో సాగునీరు పెరిగింది. మూడు రెట్లు అదనంగా పంటల ఉత్పత్తి జరుగుతున్నది. రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు బాగా ఉపయోగపడుతున్నాయి.

ప్రశ్న: కౌలురైతులకు సాయం అందడం లేదు కదా?

జవాబు: రైతు బంధు విషయంలో కొంత సమీక్ష చేయాల్సిన అవసరం ఉంది. ఎక్కువ భూమి ఉన్న రైతులకు రైతుబంధు ఇవ్వాల్సిన అవసరం లేదు. ఆరుగాలం కష్టపడే రైతులతోపాటు కౌలురైతులకూ ఇవ్వొచ్చని నా వ్యక్తిగత అభిప్రాయం. పెట్టుబడి వారికి అందితే నిజంగానే భూమి బంగారమవుతుంది.

ప్రశ్న: సర్కారు ఏఏ రంగాల్లో విజయం సాధించిందని చెప్పొచ్చు ?

జవాబు: దాదాపు అన్ని రంగాల్లో. సాగునీరు, వ్యవసాయం, తాగునీరు, విద్యుత్, సంక్షేమం తదితర విషయాల్లో మంచి అభివృద్ధి ఉంది. విద్యావ్యవస్థపైనే మరింత దృష్టి అవసరం. కేజీ నుంచి పీజీ విధానం మరింత పటిష్టంగా అమలుచేయాలి. ప్రాథమిక పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు నాణ్యమైన విద్యను అందించేలా నిధులు పెంచాలి. పాఠశాలలు, కాలేజీలు, డిగ్రీ కాలేజీపై శ్రద్ధ అవసరం. ఆస్పత్రులు సైతం పెరిగాయి. నియామకాలు చేయాలి. జిల్లాకో మెడికల్ కాలేజీ, అనుబంధంగా 500 పడకల ఆస్పత్రిని సీఎం మంజూరు చేశారు. పట్టణీకరణ పెరుగుతున్నది. దీంతో ప్రయోజనం ఉంది.

బీఆర్ఎస్ పరిపాలనలలో

జిల్లాలో ఎనలేని అభివృద్ధి

- **జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మి**

నవతెలంగాణ-ఆసిఫాబాద్



2014లో కొత్తగా ఆవిర్భావం చెంది పరిపాలన ఫలాలను అందించడంతోపాటు గత తొమ్మిది సంవత్సరాలుగా బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తూ దేశంలో అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవడంతో పాటు నూతన జిల్లాల ఆవిర్భావంలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అవతరించి అభివృద్ధి బాటలో పయనిస్తోంది. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో అభివృద్ధి ఫలాలను ప్రజలకు అందజేస్తున్నామని మూడోసారి అధికారంలోకి రావడం ఖాయమని చెప్తున్న జిల్లా సాధకురాలు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ కోవ లక్ష్మీ తన అనుభవాలను నవ తెలంగాణ తో పంచుకున్నారు. 2014తో పోలిస్తే జిల్లాలో అభివృద్ధి ఎంతగానో జరిగింది అన్నారు. నూతన జిల్లాల ఆవిర్భావంలో భాగంగా ఆదివాసి ముద్దుబిడ్డ కుమురంభీం పేరు మీదుగా నూతన జిల్లా ఆవిర్భావం కావడం గొప్ప విజయం అన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు కావడం వల్ల వైద్య సేవలు మరింత విస్తరిస్తాయన్నారు. బీఆర్ఎస్ పార్టీ తన అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పదవుల కోసం తానేన్నడు పాకులాడలేదని పార్టీ అధిష్టానం సూచనల మేరకు నడుచుకుంటానని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలు కొనసాగుతున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా కేంద్రంలో కుమరంభీం చౌక్ నుండి ఆదిలాబాద్ ఎక్స్ రోడ్ వరకు రోడ్డు వెడల్పు చేయడానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక నిధులు కేటాయించిందన్నారు. గడిచిన తొమ్మిది సంవత్సరాల్లో గ్రామపంచాయతీలు బలోపేతం కావడానికి చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. జిల్లాలోని ప్రజలకు దశాబ్ది ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధికి పటిష్ట ప్రణాళిక

- **ఎమ్మెల్యే ఆత్రం సక్కు**

నవతెలంగాణ-ఆసిఫాబాద్



రాష్ట్ర ప్రభుత్వం తన తొమ్మిది సంవత్సరాల పరిపాలన విజయాలను ప్రజలకు తెలియజేసేలా దశాబ్ది ఉత్సవాలను 21 రోజులపాటు ఘనంగా నిర్వహించడానికి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసిన నేపథ్యంలో ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అభివృద్ధి ప్రజలకు తెలపడంతో పాటు రానున్న కొద్ది రోజుల్లో ఏం చేయబోతున్నామని చెప్పడమే ప్రస్తుతం నాయకులకు ఉన్న కర్తవ్యం. ఈ సందర్భంలో నియోజకవర్గంలో గత నాలుగు సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చేశానని, జిల్లా కేంద్రంలో తన వాటా నిధుల నుండి 25 కోట్లు వెచ్చించానని చెబుతున్న ఎమ్మెల్యే ఆత్రం సక్కు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నవ తెలంగాణతో తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. నియోజకవర్గంలో అనేక గ్రామాలకు రహదారులు నిర్మించాము. ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న గుండి బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించడంతోపాటు కెరమెరి, జైనూర్ మండలాల్లోని పలు గ్రామాల్లో కనెక్టివిటీ పెంచడానికి అవసరమైన బ్రిడ్జిలు నిర్మాణం జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు, జిల్లాలో విద్య అవకాశాలు మెరుగుపరచడానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో దళితుల్లో పేదలైన ప్రతి ఒక్కరికి దళిత బంధు పథకాన్ని అందించడంతో పాటు వారి ఆర్థిక పురోగతికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం కోసం పెద్ద మొత్తంలో ఎమ్మెల్యే నిధులు కేటాయించాము. రానున్న ఆరు నెలల్లో మరిన్ని నిధులు కేటాయించడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. తిర్యానీ మండలంలోని పలు రహదారులకు అటవీ అనుమతులు చివరి దశకు చేరాయన్నారు. దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించడంతోపాటు అభివృద్ధిని ప్రజలకు తెలుపడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. అధికారం కోసం ఎన్నడు పనిచేయలేదని చేసే పనిని బట్టి ప్రజలు పార్టీ పెద్దలు గుర్తిస్తారన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

c m y k

ప్రత్యేక రాష్ట్రం..ప్రగతి మంత్రం..!

సమైఖ్య రాష్ట్రంలో అభివృద్ధిలో ఆమడదూరంలో నిలిచిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావంతో సత్ఫలితాల దిశగా పయనిస్తోంది. గత ప్రభుత్వాల హయాంలో నిరాధరణకు గురైన అనేక అభివృద్ధి పనులు తాజాగా ఆధరణకు నోచుకుంటున్నాయి. సాగు నీటి ప్రాజెక్టులు నిర్మించడంతో సాగు భూములు సస్యశ్యామలం కాగా.. మెడికల్ కళాశాలలు, బస్తీ దవాఖానాల మంజూరుతో వైద్యం మెరుగుపడింది. వీటితో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలను అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నాయి. అన్నదాతల కోసం తీసుకొచ్చిన రైతుబంధు, రైతుబీమా పథకాలతో పాటు వృద్ధులు, ఒంటరి మహిళలు, వికలాంగుల కోసం అందజేసిన ఆసరా పింఛన్, ఆడబిడ్డల పెండ్లీలకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ వంటి పథకాలు అనేక మందికి ప్రయోజనం చేకూరుస్తున్నాయి. కొత్త జిల్లాల ఆవిర్భావంతో పాలన సులువుగా మారింది. పల్లె, పట్టణ ప్రగతి పేరిట చేపడుతున్న కార్యక్రమాలతో వాటి రూపురేఖలు మారుతున్నాయి. తెలంగాణ ఆవిర్భవించి తొమ్మిదేండ్లు పూర్తయి.. నేటితో పదేండ్లలోకి అడుగిడుతున్న సందర్భంగా ఉమ్మడి జిల్లాలో సాధించిన పురోగతిపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..

- కొత్త జిల్లాల ఆవిర్భావంతో పాలన సులభం
- నూతన పథకాలతో ఒనగూరుతున్న ప్రయోజనం
- సాగునీటి ప్రాజెక్టులు..మెడికల్ కళాశాలలు మంజూరు
- పల్లె, పట్టణ ప్రగతితో మారిన రూపురేఖలు
- తొమ్మిదేండ్లలో ఉమ్మడి జిల్లాలో కనిపించిన పురోగతి



నవతెలంగాణ-ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం ఏర్పడిన ప్రభుత్వ హయాంలో ఉమ్మడి జిల్లాలో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే చాలా వరకు పూర్తికాగా.. మరికొన్ని పనులు పురోగతి దశలో ఉన్నాయి. అవిభాజ్య ఆదిలాబాద్ జిల్లా ప్రస్తుతం నాలుగు జిల్లాలుగా విభజించబడింది. దీంతో పాలన కూడా సులభతరంగా మారింది. అభివృద్ధిలోనూ ఆయా జిల్లాలు ఒకదానికొకటి పోటీ పడుతున్నాయి. గత ఉమ్మడి రాష్ట్రంలోనూ వివిధ పథకాలు అమలైనప్పటికీ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాటితో పాటు పలు కొత్త పథకాలకు అంకురార్పణ చేసింది. కేవలం ప్రవేశపెట్టడమే కాకుండా అధికార యంత్రాంగం ద్వారా వాటిని జనాలకు చేరవేయడంలోనూ చిత్తశుద్ధిని ప్రదర్శిస్తోంది.

రైతులకు బంధువు

అన్నదాతల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక పథకం రైతుబంధు. ఈ పథకంలో భాగంగా ఖరీఫ్, యాసంగి సీజన్లలో ఎకరానికి రూ.10వేల చొప్పున అందజేస్తోంది. ఈ నిధులు రాకతో పంట పెట్టుబడి కోసం దళారులను ఆశ్రయించకుండా చాలా వరకు ప్రయోజనం చేకూరుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో 1,45,726 మంది రైతులు ప్రయోజనం పొందగా.. నిర్మల్ జిల్లాలో 60,809మంది, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 1,13,702 మందికి అందించగా.. మంచిర్యాల జిల్లాలోనూ సుమారు లక్ష మంది రైతులకు ఈ పథకం వర్తిస్తోంది.



ఆసరా పింఛన్లతో అండగా

ప్రభుత్వం అమలు చేస్తున్న బృహత్తర పథకం ఆసరా పింఛన్లు. ఉమ్మడి రాష్ట్రంలో వృద్ధులకు రూ.200లు, వికలాంగులకు రూ.500చొప్పున అందించగా.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత పింఛన్ సొమ్మును భారీగా పెంచింది. వృద్ధులు, ఒంటరి మహిళలు, వితంతువులు, కళ గీత, బీడీ, కార్మికులకు నెలకు రూ.2016చొప్పున అందించగా.. వికలాంగులకు రూ.3016చొప్పున అందజేస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో 75,480 మందికి అందించగా, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 56,910మంది, నిర్మల్ జిల్లాలో 54,566 మందికి అందించగా, మంచిర్యాల జిల్లాలో సుమారు 60వేల మంది పింఛన్ పొందుతున్నారు. నెలనెలా రావడంతో వృద్ధులు, ఇతర వర్గాల వారికి ఆర్థిక సమస్యలు కొంత వరకు తీరుతున్నాయి.

దళితబస్తీతో వెలుగులు

భూమిలేని నిరుపేద ఎస్సీలకు ప్రభుత్వం మూడెకరాల చొప్పున భూ పంపిణీ చేపట్టింది. దీంతో ఉమ్మడి జిల్లాలో అనేక దళిత కుటుంబాలు వ్యవసాయ కూలీల నుంచి యజమానులుగా మారుతున్నారు. భూములు అందజేసిన వారికి తొలి ఏడాది పెట్టుబడి సాయం కింద రూ.1.50లక్షల చొప్పున అందజేసింది. ఆదిలాబాద్ జిల్లాలో 1883మంది లబ్ధిదారులకు 4787 ఎకరాలను పంపిణీ చేసింది. ఇందు కోసం ప్రభుత్వం రూ.208.27కోట్లను వెచ్చించింది. కుమురంభీం ఆసిఫాబాద్‌లో 54 ఎకరాలను పంపిణీ చేయగా నిర్మల్ జిల్లాలో 631మంది లబ్ధిదారులకు 1278 ఎకరాలను పంపిణీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా భూములు పంపిణీ చేయడంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచింది.



దళిత బంధుతో ఆర్థిక భరోసా

దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం రెండేండ్ల కిందట దళితబంధు పథకానికి అంకురార్పణ చేసింది. తొలి విడతలో నియోజకవర్గానికి 100మంది చొప్పున ఎంపిక చేయడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వెయ్యి మందికి ప్రయోజనం చేకూరింది. ఒక్కో లబ్ధిదారుడికి రూ.10లక్షల చొప్పున అందజేసి ఉపాధి కల్పించేందుకు వివిధ రకాల యూనిట్లను స్థాపించారు. దీంతో కూలీ నాలి చేసుకొని జీవించే దళిత కుటుంబాలు ప్రభుత్వం అందజేసిన ఈ ఆర్థిక సాయంతో వివిధ వ్యాపారులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రెండో విడతలోనూ నియోజకవర్గానికి 1100మంది చొప్పున అందజేయాలని ప్రభుత్వం సంకల్పించింది. దీనికి సంబంధించి విధి విధానాలు త్వరలో ఖరారు కానున్నాయి.

నీటి ఎద్దడి తీర్చిన మిషన్ భగీరథ

ఏటా తాగునీటికి తిప్పలు పడే ఉమ్మడి జిల్లావాసులకు ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం ఉపశమనం కలిగిస్తోంది. ఉమ్మడి జిల్లాలో అడవులు అధికంగా ఉండటం.. ఎత్తైన గుట్టలు..లోయలు, కొండాకోనల్లోకి పైప్‌లైన్ వేసి అనేక గ్రామాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జిల్లాలోని శ్రీరాంసాగర్, గడ్డెన్నవాగు, కడెం, ఎల్లంపల్లి, అడ ప్రాజెక్టుల నుంచి 3699 నివాసిత ప్రాంతాలకు రోజువారీగా 435ఎంఎల్‌డీలు సరఫరా చేస్తున్నారు. ప్రతి గ్రామంలో కొత్తగా ట్యాంకులు నిర్మించారు. 2018లో ప్రారంభమైన ఈ పథకం అనేక గ్రామాల్లో నీటి ఎద్దడిని నివారిస్తోంది.బిందెలతో గంటల తరబడి చేతిపంపుల వద్ద నిరీక్షించే ఇబ్బందులు దూరమయ్యాయి. ఈ పథకం కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు, ఇతరాత్ర కార్యాలయాలకు కూడా సరఫరా చేస్తున్నారు.



సాగునీటి ప్రాజెక్టులతో సస్యశ్యామలం

ఉమ్మడి జిల్లాలో ఇది వరకే పలు సాగునీటి ప్రాజెక్టులు ఉండగా కొత్తగా తెలంగాణ ప్రభుత్వం ఎల్లంపల్లి ప్రాజెక్టుతో పాటు చనక-కోర్ట బ్యారేజీని నిర్మిస్తోంది. గూడెం ఎత్తిపోతల పథకంలో భాగంగా లిఫ్టు ఏర్పాటుచేసి రెండు బహుబలి మోటార్ల ద్వారా 35వేల ఎకరాలకు సాగునీరందిస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో రూ.1225 కోట్లతో మూడు మండలాల పరిధిలో సుమారు 50వేల ఎకరాలకు సాగునీరందించేందుకు చనక-కోర్ట బ్యారేజీ నిర్మించారు. ఇందులో భాగంగానే పిప్పల్‌కోటి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నారు. డిస్ట్రిబ్యూటరీ కాల్వల నిర్మాణం పూర్తికాగానే సాగునీరందించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఇది వరకే ఉన్న ప్రాజెక్టుల నుంచి సాగునీటి పునరుద్ధరణకు కాల్వల ఆధునీకరణ కోసం ప్రతి ఏటా నిధులు కేటాయిస్తోంది.

మెడికల్ కళాశాలలతో మెరుగైన వైద్యం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఇది వరకే మెడికల్ కళాశాల కొనసాగుతోంది. ఇక్కడి రిమ్స్ ఆస్పత్రిలో జూనియర్ వైద్యులు సేవలందిస్తున్నారు. మిగితా మూడు జిల్లాలోనూ పేదలు అధికంగా ఉండటం.. వైద్య సదుపాయాలు అంతగా లేకపోవడంతో తెలంగాణ ప్రభుత్వం మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు కూడా మెడికల్ కళాశాలలు మంజూరుచేసింది. ఈ ఏడాది తరగతులు ప్రారంభమయ్యాయి. మంచిర్యాలలో 150సీట్లతో కొనసాగుతుండగా.. నిర్మల్, కుమురంభీం జిల్లాలో వంద సీట్ల చొప్పున తరగతులు ప్రారంభమయ్యాయి. ఆయా చోట్ల మెడికల్ కళాశాలల కోసం భవన నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. ఇవి అందుబాటులోకి రాగానే జిల్లా కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు లభించేందుకు ఆస్కారం ఉంటుంది.



ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవనం

నూతన జిల్లాలతో ప్రయోజనం

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత రెండేండ్లకు ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటుచేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 2016లో నూతనంగా మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు ఆవిర్భవించాయి. గతంలో ప్రతి చిన్నపాటి అధికారిక పని కోసం ఉమ్మడి జిల్లా కేంద్రమైన ఆదిలాబాద్‌కు రావాల్సి ఉండేది. దూరభారం దృష్ట్యా ఆయా జిల్లాలకు చెందిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ప్రస్తుతం కొత్త జిల్లాలు ఏర్పడటంతో దూరభారం తప్పింది. పాలన పరంగా అన్ని వ్యవస్థలు అక్కడే ఉండటంతో ప్రజలకు సులభంగా మారింది. ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన మూడు జిల్లాల్లోనూ సమీకృత కలెక్టరేట్ల సముదాయం పూర్తయింది. అతి త్వరలోనే ముఖ్యమంత్రి వీటిని ప్రారంభించనున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనూ నూతన కలెక్టరేట్ కోసం స్థల సేకరణ చేపట్టారు.



సర్కారు విద్యలోనూ మార్పులు

తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం విద్యావ్యవస్థలోనూ మార్పులు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే అనేక గురుకులాలను ఏర్పాటుచేసిన ప్రభుత్వం వాటి ద్వారా పేదలకు ఉచితంగా ఆంగ్ల విద్యను అందిస్తోంది. మన ఊరు- మన బడి..మన బస్తీ పథకం కింద ఏటా 35శాతం సర్కారు బడులను ఆధునీకరిస్తోంది. ఇందులో భాగంగా 12అంశాలను మెరుగుపరుస్తోంది. ఉమ్మడి జిల్లాలో తొలి విడతలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ఆయా వసతులు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే ఆయా జిల్లాల్లో కొన్నింటిని ప్రారంభించారు. మిగితా వాటి నిర్మాణాలు కొనసాగుతున్నాయి.

మారిన పల్లెలు, పట్టణాల రూపురేఖలు

పల్లెలు, పట్టణాల గతిని మార్చేందుకు ప్రభుత్వం పల్లె, పట్టణ ప్రగతి కార్యక్రమాలు చేపడుతోంది. ప్రతి ఏటా వీటిలో వివిధ రకాల పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించడంతో అభివృద్ధి దిశగా సాగుతున్నాయి. ప్రతి పల్లెలో పంచాయతీ కార్యదర్శిని నియమించి రోజువారీ పారిశుధ్యం నిర్వహణ, మొక్కల పెంపకం, డంపింగ్‌యార్డులు, స్మశానవాటికలు, పల్లెప్రకృతి వనాలు, రైతువేదికలు తదితర వాటిని ఏర్పాటుచేశారు. ప్రతి ఏటా నిధులు అందజేయడంతో పల్లెలు, పట్టణాలు పచ్చదనం సంతరించుకుంటున్నాయి.

పేదింటి ఆడబిడ్డలకు అండగా

పేదింటి ఆడబిడ్డలకు పెండ్లీలు చేసేందుకు తల్లిదండ్రులకు ఆర్థికభారం పడకుండా ప్రభుత్వం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ పథకాల కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ.1,00,16ను అందజేస్తోంది. దీంతో అనేక మంది పేదలకు ప్రభుత్వం అందించే ఈ ఆర్థిక సాయంతో నిరుపేదలు అప్పుల పాలు కాకుండా భరోసా కల్పిస్తోంది.

నవతెలంగాణ

వసతి గృహాల్లో అడ్మిషన్లు ప్రారంభం

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర, బాలికల వసతిగృహాల్లో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు సంబంధిత వసతి గృహ సంక్షేమ అధికారులు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇంటర్, డిగ్రీ ఇతర డిప్లొమా విద్యార్థులు బీసీ హాస్టల్స్.సీజీజీ.గౌ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ బిసి బాలుర కళాశాల వసతి గృహం ఆదిలాబాద్‌లో 50 ఖాళీలు ఉన్నాయన్నారు. అలాగే ప్రభుత్వ బీసీ కళాశాల బాలుర వసతి గృహం ఇచ్చోడ హెడ్‌క్వార్టర్ అదిలాబాద్‌లో 50 ఖాళీలు, ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల ఆదిలాబాద్‌లో 29 ఖాళీలు, ప్రభుత్వ బిసి బాలికల కళాశాల ఇచ్చోడ హెడ్‌క్వార్టర్ అదిలాబాద్ 50 ఖాళీలు, ప్రభుత్వ బీసీ బాలుర వసతిగృహం ప్రీమెట్రిక్‌లో 46 ఖాళీలు ఉన్నాయని తెలిపారు.








కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించొద్దు

ఆదిలాబాద్‌టౌన్: కేవలం ర్యాంకుల పేరుతో విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తూ జీవితాలతో చెలగాటం ఆడుతున్నా కార్పొరేట్ విద్యాసంస్థలలో విద్యార్థులను చేర్పించవద్దని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలు అనుమతి లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కేవలం ఫీజుల దోపిడీ చేయడం లక్ష్యంగా నడుస్తున్నాయన్నారు. ఫ్లెక్సీలు, కరపత్రాలతో మైమరిపిస్తు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. అయినా విద్యాశాఖధికారులు చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం సరైంది కాదన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కొనసాగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు మడావి రవి, కొరెంగ సాయి కార్తీక్, సునీల్, విక్షిత్, అజ్రఫ్, నరేష్ పాల్గొన్నారు.




























మంచినీటి సమస్య పరిష్కరించండి

కాగజ్‌నగర్ : చింతగూడ కోయవాగు గ్రామంలో తీవ్ర మంచినీటి సమస్య ఉందని, ఈ సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ముంజం ఆనంద్‌కుమార్ ఒక ప్రకటనలో కోరారు. సరైన పైపులైన్ లేక మంచినీరు రావడం లేదని, వచ్చినా ఏ సమయంలో వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఒక్కోసారి మధ్యాహ్నం సమయం వస్తుండడంతో ఎండలో నీళ్లు పట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, దీనికి అధికారులు, స్థానిక సర్పంచ్ నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.

నేడు ఉద్యమకారులకు సన్మానం

కాగజ్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఆసిఫాబాద్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారులకు, ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి దోని శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు హాజరు కావాలని కోరారు.









అభివృద్ధి పథంలో నిర్మల్ జిల్లా

- సర్వతోముఖాభివృద్ధికి కృషి
- మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ జిల్లా ఏర్పాటైన తర్వాత అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. అన్ని రంగాల్లో జిల్లా అభివృద్ధి చెందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషిచేస్తున్నట్టు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు.

నవతెలంగాణ-నిర్మల్

అన్ని వర్గాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. రైతులు, పేదలు, ఆడబిడ్డలు, అభాగ్యులు ఇలా అందరికీ లబ్ధి చేకూరుస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్లు, ఉచిత చేప పిల్లలు, సబ్సిడీ గొర్రెల పంపిణీ, గిరి వికాసం లాంటి పథకాలు ఎన్నో జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని తెలిపారు. దళిత వర్గాలు సగర్వంగా తలెత్తుకునేలా ప్రపంచంలోనే మరెక్కడలేని విధంగా దళితబంధు, దళితబస్తీ అమలు చేస్తున్నామని వివరించారు. వేలాది కోట్ల రూపాయలతో సర్కారు చేపట్టిన ఎన్నో రకాల సంక్షేమ పథకాలతో లక్షలాదిమంది లబ్ధి పొందుతున్నారు.

అన్ని రంగాల్లో ప్రగతి అద్భుతం...

రైతుబంధు పథకం కింద అన్నదాతలకు పెట్టుబడి సాయంగా ఏడాదికి ఎకరాకి రూ 10,000 చొప్పున నేరుగా వారి ఖాతాల్లోకే జమ చేస్తున్నాం. 2022-2023 యాసంగి సీజన్‌కు 60, 809 మంది రైతులకు రూ. 68.17 కోట్లు అందించాం. నిర్మల్ నియోజకవర్గంలోని 8 మండల కేంద్రాల్లో రైతు వేదికలు ఏర్పాటు చేశాం. ప్రమాదవశాత్తు మృతిచెందిన 943 మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ. 47.15 కోట్లను రైతు బీమా కింద జమ చేశాం. వానాకాలం సీజన్ 2022-2023కు 5,33,117.60 క్వింటాళ్ల ధాన్యాన్ని 14,114 మంది రైతుల నుంచి కొనుగోలు చేసి రూ. 109.81కోట్లు రైతుల ఖాతాలో జమ చేసినట్టు తెలిపారు. సాగునీటి పొదుపులో భాగంగా బిందు తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహించేందుకు 2022-2023లో 1807.60 ఎకరాల్లో 597 మంది లబ్ధిదారుల ద్వారా తుంపర్ల సేద్యం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. నిర్మల్ డివిజన్ వ్యాప్తంగా 24.05 ఎకరాల్లో రూ.1.237 లక్షల రాయితీతో 16 మంది రైతుల ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టారని తెలిపారు. 66,973 మంది వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అవుతుండగా, ఈ ఆర్థిక సంవత్సరంలో 2472 కొత్తగా వ్యవసాయ కనెక్షన్లు ఇచ్చాం. 101 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించిన 19,436 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు రూ.414.85 లక్షలు సబ్సిడీగా విడుదల చేసినట్టు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కోసం సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేశాం. సోన్ మండలంలోని బొప్పారం గ్రామంలో రూ. 1160 కోట్ల వ్యయంతో 400 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశాం. అంతే కాకుండా నిర్మల్ నియోజకవర్గంలో రూ.22.15 కోట్ల వ్యయంతో 16 సబ్ స్టేషన్లను నూతనంగా ఏర్పాటు చేశాం. వీటి కోసం రూ. 1182.15 కోట్లు ఖర్చు పెట్టాం. ఆసరా పథకంలో భాగంగా నియోజకవర్గంలో మొత్తం 69,156 లబ్ధిదారులకు ప్రతీనెలా సుమారు రూ. 15.20 కోట్లు పంపిణీ చేస్తున్నాం. వీటికి అదనంగా 3,810 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేశాం. నిర్మల్ నియోజకవర్గంలో దళితబంధు పథకం కింద 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని తెలిపారు. ఇందుకు గాను వారికి రూ.10 కోట్ల రక్షణ నిధిని అందించామని తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకం కింద 1232 మంది లబ్ధిదారులకు రూ.12.19 కోట్లు, షాదీముబారక్ కింద 411 మందికి రూ. 4.11 కోట్లు అందజేశాం. మొత్తం 1643 మంది లబ్ధిదారులకు గాను రూ. 16.30 కోట్లు మంజూరు చేసినట్టు వెల్లడించారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో దివ్యానగర్‌లో కోటి రూపాయల వ్యయంతో మత్స్య శాఖ భవనం, శిక్షణ కేంద్రం నిర్మాణం చేపట్టాం. ప్రజలకు నాణ్యమైన, సత్వర సేవలు ఒకే దగ్గర అందాలనే ఉద్దేశంతో నిర్మల్ జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కార్యాలయ భవనాన్ని రూ.56కోట్ల వ్యయంతో నిర్మించాం దానిని త్వరలో సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు.



రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో 313 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం చేపట్టాం. దీనికి రూ.194 కోట్లు ఖర్చు చేశాం. అలాగే రహదారులపై రూ. 94 కోట్లతో 25 బ్రిడ్జ్ (వంతెన)ల నిర్మాణ పనులు పూర్తయ్యాయన్నారు. ఎరువుల కొరత లేకుండా 12వేల టన్నుల యూరియా, 3వేల 200 టన్నుల డీఏపీ, 5వేల 400 టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు. పీఎంజీఎస్‌వై కింద రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ. 1193.84 కోట్ల అంచనాతో పనులు మంజూరు చేసి 13 పనులు పూర్తి చేసినట్టు వెల్లడించారు. దీనికి రూ. 1062.29 కోట్లు ఖర్చు చేసినట్టు పేర్కొన్నారు. నిర్మల్ నియోజకర్గంలో 3,761 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేసినట్టు తెలిపారు. ఇప్పటివరకు నిర్మల్ పట్టణంలో1460 పూర్తికాగా 600 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో 465 ఇండ్లు పూర్తి కాగా, 144 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి నిర్మాణానికి సుమారు రూ. 106 కోట్లు ఖర్చు చేశాం. వీటికి అదనంగా మరో 1092 ఇండ్లను ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్నాం. సొంత జాగాలో ఇండ్లు కట్టుకునే అర్హులైన లబ్ధిదారులకు రూ.3 లక్షలను ఇవ్వనున్నట్టు తెలిపారు. 628 దేవాలయాల పునర్నిర్మాణానికి రూ. 105 కోట్లు వెచ్చించాం. ఇందులో 421 దేవాలయాల నిర్మాణం పూర్తి కాగా, 207 దేవాలయాలు నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయి. నిర్మల్ జిల్లా కేంద్రంలోని దివ్యానగర్‌లో బంజారాల ఆరాధ్య దైవమైన జగదాంబ సేవాలాల్ ఆలయ నిర్మాణాన్ని రూ. కోటి వ్యయంతో చేపడుతున్నాం. నిర్మల్ పట్టణ శివారు చించోలి (బి) గ్రామ శివారులో నూతన ఈద్గా నిర్మాణ పనులను ప్రారంభించనున్నాం.

నిర్మల్ పట్టణంపై ప్రత్యేక దృష్టి..

రూ.65 లక్షలతో నిర్మల్ పట్టణంలోని దివ్యనగర్‌లో పార్క్, ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. రూ.70 లక్షలతో ట్రీ పార్క్‌లను ఏర్పాటు చేశాం. నిర్మల్ పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులలో సుమారు రూ. 5.18 కోట్ల నిధులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశాం. సెంట్రల్ లైటింగ్ స్తంభాలకు రూ.10లక్షలతో స్ట్రిప్ లైటింగ్‌ను ఏర్పాటు చేశాం. నిర్మల్‌లోని ప్రధాన కూడళ్ల వద్ద రూ.2 కోట్లతో హైమాస్ లైట్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని ప్రధాన రహదారుల మధ్యలో రూ.3కోట్లతో మొక్కలు నాటించినట్టు తెలిపారు. రూ.కోటితో పట్టణంలో ప్రధాన కూడళ్ల వద్ద అభివృద్ధి పనులు చేశామని అన్నారు. రూ.56 లక్షలతో నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ నుంచి చైన్‌గేట్ వరకు రహదారి విస్తరణ పనులను చేపట్టామన్నారు. పట్టణంలోని ధర్మసాగర్, బంగల్ పేట్, కంచరోని చెరువుల సుందరీకరణ పనులను రూ. 4.40 కోట్లతో చేపట్టామన్నారు. రూ. 45 లక్షలతో పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటుచేశామని తెలిపారు. రూ. 5.20 కోట్ల నిధులతో నిర్మల్ పట్టణంలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా ఫుట్‌పాత్‌ల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చూస్తాం. జూన్ 4న కలెక్టరేట్ సమీకృత భవన ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ రానున్నట్టు తెలిపారు. నిర్మల్ పట్టణ, నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.100 కోట్లు ఇవ్వాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు తెలిపారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు

నవతెలంగాణ-ఉట్నూర్



సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మొదటి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. మరింత అభివృద్ధి కావాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో ఆయన మాట్లాడారు. ప్రత్యేక ఇంటర్వ్యూ నిర్వహించారు. గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు పాలించినప్పటికీ అభివృద్ధి మాత్రం శూన్యమేనని అన్నారు. ప్రత్యేక తెలంగాణలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ దశల వారిగా అభివృద్ధి చేస్తు, తెలంగాణను ముందడుగులో ఉంచుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. గ్రామానికి బీటీ రోడ్డు, ఇంటింటికి వ్యక్తిగత మరుగుదొడ్లు, పరిశుభ్రత, హరితహారం, పింఛన్, రైతు బీమా, రైతుబంధు, రైతు వేదిక, మీషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, మీషన్ కాకతీయ, దళితబంధు, దళిత బస్తీ, రుణమాఫీ, పల్లెప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్లు, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, గ్రామజ్యోతి, గొర్రెల పంపిణీ పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అన్న సామెతను సీఎం కేసీఆర్ నిజం చేస్తున్నారని అన్నారు.

గిరిజన విద్యకు నిరంతర కృషి

- ఐటీడీఏ డీడీ డాక్టర్ దిలీప్ కుమార్

నవతెలంగాణ-ఉట్నూర్

నేటి పోటీ ప్రపంచంలో దూసుకెళ్లేందుకు గిరిజన విద్యార్థులు సైతం పోటీ పడేలా వారిని తీర్చిదిద్దుతూ గిరిజన విద్యాకు నిరంతరంగా కృషి చేస్తున్నామని ఐటీడీఏ డీడీ డాక్టర్ దిలీప్ కుమార్ అన్నారు.దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఐటీడీఏ డీడీ నవతెలంగాణతో మాట్లాడారు. గిరిజన విద్యపై తమ శాఖ చేస్తున్న కృషి వివరించారు. అందుకు సంబంధించిన ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్టు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాల పెంపుకు అక్షరజ్యోతి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అన్నారు. అదే విధంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు మీషన్ లక్ష్యంతో ముందుకు వెలుతున్నాం. ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం సమ్మర్ క్యాంపును ఏర్పాటు చేసి పదో తరగతి సప్లమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత అయ్యే విధంగా ప్రత్యేకంగా శిక్షణను ఇస్తున్నాం. గిరిజనులను విద్యతో పాటుగా క్రీడల్లో రాణించేందుకు క్రీడా పాఠశాలలను నెలకొల్పి క్రీడల్లో రాణించేలా అనుభవజ్ఞులైన కోచ్‌లతో నిరంతర పర్యవేక్షణ చేస్తూ మండల, డివిజన్, జిల్లా, జోన్, మల్టీజోన్, రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ప్రతిభ కనబర్చేందుకు దృష్టి పెట్టాం. గిరిజన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏకలవ్య మోడల్ గిరిజన పాఠశాలలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరంలో కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలల్లో గిరిజన విద్యార్థులను 1వ తరగతిలో, ఇంటర్ మీడియట్ విద్యార్థులకు అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఐటీడీఏ పరిధిలోని ప్రాథమిక, ఉన్నత, గురుకుల జూనియర్, డిగ్రీ, బీఈడీ కళాశాలల్లోని విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుంటున్నాం. విద్యార్థులకు ఆయా రంగాల్లో నైపుణ్యం పెంచేవిధంగా క్రీడా మైదానాలు, కంప్యూటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేశాం. పాఠశాలలు, కళాశాలల ప్రారంభం నుంచి గిరిజన విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటుగా వసతికి కావాల్సిన సౌకర్యాలు, ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నాం. ఈ పోటీ ప్రపంచంలో రాణించేందుకు పాఠశాల స్థాయి నుంచే భవిష్యత్ శిక్షణ కార్యక్రమాలు, స్పోకెన్




ఇంగ్లీష్‌పై అవగాహన కార్యక్రమాలు, శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలల్లో ఆహ్లాద వాతావరణం నెలకొల్పేందుకు దిశ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. గిరిజన విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు సైన్స్ క్వెస్ట్, స్టార్ కాంపిటేషన్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుత ప్రపంచంలో గిరిజన విద్యార్థులు సైతం అన్నింటిలో పాల్గొనే విధంగా అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు.

రిమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్య సేవలు

- సాధారణ ప్రసవాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానం
- ఎంఆర్ఐ యంత్రం త్వరలోనే వస్తుంది
- డయాగ్నోస్టిక్ సెంటర్‌లో 57 రకాల పరీక్షలు
- నవతెలంగాణతో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రిమ్స్ ఆస్పత్రిలో ప్రస్తుతం గతంలో కంటే మెరుగైన వైద్య సేవలు లభిస్తున్నాయి. అన్ని రకాల పరీక్షలు చేసే పరికరాలు ఉండటంతో జిల్లావాసులకు ఇక్కడే సులువుగా వైద్య సేవలు లభిస్తున్నాయి. వైద్యం కోసం బయటి ప్రాంతాలకు వెళ్లడం చాలా వరకు తగ్గిపోయాయి. ఇటీవల కొత్తగా 40మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు రావడంతో జనాలకు మరింత నాణ్యమైన సేవలు లభించేందుకు ఆస్కారం ఉందని రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అన్నారు. సాధారణ ప్రసవాల్లో రిమ్స్ ఆస్పత్రి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని చెప్పారు. రిమ్స్‌లో ప్రస్తుతం ఇన్, అవుట్ పేషంట్ల సంఖ్య గణనీయంగా పెరిగిందని వివరించారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం..దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రిమ్స్‌లో పేదలకు లభిస్తున్న వైద్య సేవలపై నవతెలంగాణ ప్రతినిధితో ముచ్చటించారు.



మెరుగైన సేవలతో రిఫర్‌లు తగ్గాయి

రిమ్స్‌లో ప్రస్తుతం మెరుగైన వైద్య సేవలు లభించడంతో చాలా వరకు రోగుల రిఫర్‌లు తగ్గిపోయాయి. డయాగ్నోస్టిక్ సెంటర్ ఉండటంతో 57 రకాల పరీక్షలు ఇక్కడే జరుగుతున్నాయి. దీంతో పాటు టీఫాస్కాన్, క్యాన్సర్ గుర్తింపు పరికరమైన మమ్మోగ్రఫీ తదితర పరికరాలు అందుబాటులో ఉన్నాయి. స్థానికంగానే మోకాళ్ల కీళ్ల మార్పిడి జరుగుతోంది. ఇది బయట చేయించుకుంటే రూ.2 నుంచి రూ.3లక్షల వరకు ఖర్చు వస్తోంది. కానీ రిమ్స్‌లో ఉచితంగా మార్పిడి ప్రక్రియ జరుగుతోంది. ఇక్కడి ఎస్ఎన్‌సీయూకు జాతీయస్థాయిలో ముస్కాన్ అవార్డు వచ్చింది. రక్తం సేకరణలోనూ రాష్ట్రంలోనే రిమ్స్ మొదటి స్థానంలో నిలిచింది. ఇటీవల జనరల్ సర్జరీ విభాగంలో ఓ పేషంట్ కడుపులోంచి కిలోన్నర వెంట్రుకలు కలిగిన గడ్డను విజయంతంగా బయటకు తీయడం జరిగింది. ఇలాంటి శస్త్రచికిత్సలు చాలా వరకు జరిగాయి. వ్యాధి నిర్ధారణలో కీలకంగా వ్యవహరించే ఎంఆర్ఐ స్కానింగ్ యంత్రం కూడా రూ.11.65కోట్లతో మంజూరైంది. టెండర్ ప్రక్రియ పూర్తయింది. త్వరలోనే రిమ్స్‌లో ఈ పరికరం అందుబాటులోకి రానుంది. దీంతో వ్యాధి నిర్ధారణ కోసం పేదలు బయటకు వెళ్లే అవసరం ఉండదు. ప్రస్తుతం రిమ్స్‌లో అన్ని ఫ్లోర్లతో శుద్ధమైన తాగునీటి వ్యవస్థను ఏర్పాటుచేశాం.

కళాశాలలోనూ అన్ని వసతులు

రిమ్స్ మెడికల్ కళాశాలలోనూ అవసరమైన ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్లు ఉన్నారు. వైద్య విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల 24మంది సీనియర్ రెసిడెంట్లు వచ్చారు. రిమ్స్‌కు 67 పీజీ సీట్లు మంజూరయ్యాయి. ప్రస్తుతం 37మందితో బ్యాచ్‌కు తరగతులు జరుగుతున్నాయి. మరో 30మంది త్వరలోనే రాబోతున్నారు. బీఎస్సీ పారామెడికల్ కోర్సులో 53 సీట్లు వచ్చాయి. నర్సింగ్ కళాశాలతో పాటు రేడియోలజీ ల్యాబ్ కూడా మంజూరైంది. ప్రస్తుతం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోనూ న్యూరాలజీ, పీడియాట్రిక్ సర్జన్ సేవలు లభిస్తున్నాయి. ఇక్కడ వైద్యులను కాంట్రాక్టు పద్ధతిలో నియమించే విధానం ఉంది. దీనిని మార్చి రెగ్యూలర్ విధానంలోకి మార్చాలని ఇటీవల డీఎంఈ దృష్టికి తీసుకెళ్లాను. వారు సానుకూలంగా స్పందించారు. త్వరలోనే సూపర్ స్పెషాలిటీకి రెగ్యూలర్ డాక్టర్లు వస్తారు. రిమ్స్‌లో మెరుగైన వైద్యం అందుతుందని జనాలకు భరోసా ఇస్తున్నాం. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నామని చెప్పారు.

బాసర ఆలయానికి మహర్దశ

- రూ.42కోట్లతో గర్భాలయం, రాజగోపురాలు, ప్రాకార మండపాల నిర్మాణానికి భూమిపూజ
- రూ.50 కోట్లతో క్యూకాంప్లెక్స్, కోనేరు నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ తదితర సౌకర్యాల కల్పనకు కృషి
- రూ.80లక్షలతో 5 వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

నవతెలంగాణ-బాసర

తెలంగాణ ఏర్పడిన అనంతరం సీఎం కేసీఆర్ ఆలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారు. ఆలయాల పునర్‌నిర్మాణానికి ప్రత్యేక నిధులు వెచ్చిస్తూ, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తరహాలో బాసర పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని దీంతో బాసర ఆలయానికి మహర్దశ రానుంది. ఇందులో భాగంగా గతంలో బాసర క్షేత్రానికి రూ.50 కోట్ల నిధులను విడుదల చేయగా మరో రూ.50 కోట్లను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి వినతి మేరకు అధికారులు, స్థాపతి, ఇంజనీర్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. బాసర క్షేత్రంలో ఇందుకు అనుగుణంగా సువిశాలమైన స్థలం ఉండటం కలిసి వస్తోంది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసర సరస్వతీదేవి ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లతో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి పాదనలు సిద్ధం చేశారు. గతంలో మంజూరు చేసిన రూ.50 కోట్లలో రూ.8.50 కోట్లతో ఆలయ ప్రాంగణంలో షెడ్ల నిర్మాణం, వసతి గదుల్లో ఏసీ అదనపు గదుల నిర్మాణం పూర్తి చేశారు. అదనంగా రూ.50 కోట్లకు ప్రతిపాదనలు పంపించారు. ఇందులో ప్రత్యేక క్యూకాంప్లెక్స్, ప్రసాదాలశాల, కోనేరు నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్ ఆలయ కార్యాలయ నిర్మాణం తదితరవాటి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు.



రూ.42 కోట్లతో గర్భాలయా ఆలయ విస్తరణ పనులు...

మాస్టర్ ప్లాన్ అనుగుణంగా ఆగమ శాస్త్రం నిబంధనలకు లోబడి గర్భాలయాన్ని కృష్ణశిలలతో నిర్మించాలని, వీటితో పాటు కొనేరును కుదించనున్నట్లు, శివ, మహంకాళి ఆలయాన్ని నూతనంగా నిర్మించి ప్రాకార మండపం విస్తరణతో పాటు ఉత్తరం, తూర్పు, దక్షిణం, పడమరలకు రాజ గోపురాల పనులను చేపట్టనున్నారు. వీటికి సుమారు రూ.42కోట్ల వెచ్చించనున్నారు. ఈ పనులకు ఇటీవలే దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ఆలయ అర్చకులు భూమిపూజ చేశారు.

రూ.50కోట్లతో క్యూకాంప్లెక్స్, షాపింగ్ కాంప్లెక్స్ తదితర సౌకర్యాల కల్పనకు కృషి....



సరస్వతి దేవి అమ్మవారి సన్నిధిలో అమ్మవారి గర్భాలయంతో పాటు ప్రాకార మండపాలు గోపురాలు, అక్షరాభ్యాస మండపాలు పూర్తయితే భక్తులకు ఇబ్బందులు తీరే అవకాశం ఉంటుంది. వీటితో పాటు మరో రూ.50కోట్లతో ఆలయంలో వివిధ పనులకు దేవాదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. క్యూకాంప్లెక్స్ నిర్మాణం, షాపింగ్ కాంప్లెక్స్, అధికారుల కార్యాలయ భవనం, మరుగుదొడ్ల ఏర్పాటుతో పాటు ఇతర పనులకు మోక్షం కలిగితే భక్తులకు ఇబ్బందులు తీరే అవకాశం ఉంటుంది.

రూ.80లక్షలతో 5 వాటర్ ప్లాంట్ల ఏర్పాటు

గతంలో వేసవి వచ్చిందంటే చాలు ఆలయానికి వచ్చే భక్తులకు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఈ సంవత్సరం హైదరాబాద్‌కు చెందిన డివీస్ కంపెనీ వారు సుమారు రూ.80లక్షలతో ఆలయ ప్రాంగణంలో నాలుగు వాటర్ ప్లాంట్లను, గోదావరి నది తీరాన ఒక వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్ల ద్వారా సుమారు ఐదువేల లీటర్ల శుద్ధ నీటిని భక్తులకు అందిస్తున్నారు. దీంతో భక్తులు ఎంతో సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు. ఈ ప్లాంట్ల నిర్వాహణను రెండు సంవత్సరాలు దివిస్ కంపెనీ యజమాన్యమే చూసుకుంటుంది. ఈ ప్లాంట్ల ఏర్పాటుతో ఆలయ ప్రాంగణంతో పాటు గోదావరి తీరం వద్ద భక్తులకు మంచినీటి కొరత తిరినట్లయింది.

అభివృద్ధిని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 9 సంవత్సరాలు పూర్తి చేసుకొని పదో సంవత్సరంలోకి అడుగు పెడుతోంది. కానీ రాష్ట్ర, జిల్లా ప్రజల ఆకాంక్షలు, సమస్యలు, కోరికలు ఇప్పటివరకు ఏమి నెరవేరలేదని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. ఈ తొమ్మిదేండ్ల పాలనలో కల్వకుంట్ల కుటుంబం, జిల్లాలో జోగు కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందాయని తెలిపారు. దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. ఈ దశాబ్ది వేడుకలు, సంబరాల కోసం కొన్ని వందల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఆయా శాఖలకు వేడుకలకు లక్షల నిధులు కేటాయిస్తున్నారు. ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. తెలంగాణ ఏర్పడ్డక నిరుద్యోగం పెరిగింది. కానీ తగ్గలేదు. 58 సంవత్సరాలకు విరమణ వయస్సును 61కు పెంచి నిరుద్యోగులకు ఇంకా నష్టం చేశారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ సోనియాగాంధీ వల్లనే వచ్చింది. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి యువతను మోసం చేశాడు. విద్యారంగంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయి. ఫీజ్ రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు, వసతి గృహాల్లో మౌలిక సౌకర్యాలు ఏమి లేవు. తెలంగాణను తాగుబోతు తెలంగాణ గా.. నిరుద్యోగ తెలంగాణగా మార్చారు. కేసీఆర్ కుటుంబంలో కొడుకు మంత్రి అయ్యాడు, అల్లుడు మంత్రి అయ్యాడు, కూతురు ఎమ్మెల్సీ అయ్యింది కేవలం వారి కుటుంబమే అభివృద్ధి అయింది. వారే దోచుకుతింటున్నారు. తప్ప ప్రజలకు ఒరిగిందేమి లేదు. మిషన్ భగీరథ కార్యక్రమం పూర్తిగా విఫలమైంది. సమస్యలు, న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలంటే ఆందోళనలు, నిరసనలు, రోడ్డు మీద ధర్నాలు చేస్తే కానీ ప్రభుత్వం స్పందించడం లేదు. రైతులు విత్తనం నాటిన దగ్గర నుండి పంట చేతికొచ్చే, అమ్మే వరకు అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయి. పంట వేయాలన్న, అమ్మాలన్నా కష్టాంగానే ఉంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీలో విద్యార్థులకు తీవ్రంగా నష్టం వాటిల్లింది.

ఆదిలాబాద్‌లో అభివృద్ధి అంతంతమాత్రమే..

ఆదిలాబాద్ జిల్లాలో ప్రజల సమస్యలు, రైతుల సమస్యలు, ఆదివాసుల సమస్యలు, ప్రజల కోరికలు ఏవి కూడా నెరవేరలేదు. స్థానిక ఎమ్మెల్యే జోగు రామన్న మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాకు చేసింది తక్కువే. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా చేసింది చాలా తక్కువ. తన కొడుకును మున్సిపల్ ఛైర్మెన్ చేశాడు. ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్, విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రజల చిరకాల కోరిక అయిన ఆర్మూర్ నిజామాబాద్ రైల్వే లైన్ ఇప్పటికి కాలేదు. చనాక కోర్ట పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు, కెనల్‌ను నిర్మించలేదు. బోథ్ కుప్టి ప్రాజెక్టు నిర్మిస్తామని చెప్పి ఇప్పటికి ప్రారంభించలేదు. పేద విద్యార్థులకు గిరిజన విద్యార్థులకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో విఫలమైంది. సిమెంట్ ఫ్యాక్టరీ ఓపెనింగ్ కాలేదు. ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేయలేదు. కొన్ని కోట్లు ఖర్చు పెట్టి రిమ్స్ సూపర్ స్పెషాలిటీ నిర్మించారు కానీ వైద్యులు లేక పేరుకే పెద్దాసుపత్రిగా, అందని ద్రాక్షగా వైద్యం అయ్యింది. మున్సిపాలిటిలో అయితే అడుగడుగునా అక్రమాలు జరుతున్నాయి. పట్టణ సుందరీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించారు. నాణ్యతలేని నిర్మాణాలు చేపడుతున్నారు. పలు కూడళ్లలో పెచ్చులు ఉడిపోవడం, రాత్రి వేళల్లో సరిగ్గా లైట్లు వెలగకపోవడం, ఇటీవల కురిసిన వర్షానికి స్వాగతం బోర్డు కూలిపోవడమే నిదర్శనం. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని రేణుక సిమెంట్ ఫ్యాక్టరీ పేరు మీద రైతుల నుండి ఎమ్మెల్యే రామన్న భూములు తీసుకొని రైతులను మోసం చేశారు. రైతులకు న్యాయం చేయలేదు అక్కడ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేదు. ఈ తొమ్మిదేండ్ల పాలనలో అధికార పార్టీ నాయకులు దోచుకుతిన్నారు తప్ప, ప్రజల సమస్యలు నెరవేర్చలేదు. పోడు భూములకు పట్టాలు ఇస్తామన్నారు. అడిగితే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. ఈ పాలనకు చరమగీతం పాడాలి, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.





అమెరికా మిత్రులను రాహుల్ గాంధీకి పరిచయం చేసిన 'కంది'



ఆదిలాబాద్‌టౌన్ : అమెరికా పర్యటనలో భాగంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ శాన్ ఫ్రాన్సిస్కో చేరుకున్నారు. సిలికాన్ వ్యాలీ, కాలిఫోర్నియా, శాన్ ఫ్రాన్సిస్కో లోని ప్రపంచ ప్రఖ్యాత ఇన్నోవేటివ్ సెంటర్ 'ప్లగ్ అండ్ ప్లే' ఆఫీస్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. అక్కడి ఎన్నారైలను ఆదిలాబాద్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కంది శ్రీనివాసరెడ్డి రాహుల్ గాంధీకి పరిచయం చేశారు. వారిని ఆయన ఆప్యాయంగా పలకరించారు. అమెరికాలో రాహుల్ గాంధీ పలు యూనివర్సిటీల్లో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. జూన్ 4న న్యూయార్క్‌లో భారతీయ సంతతి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఫ్రాన్సిస్కోలోని ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ సంభాషించనున్నారు. ఆ తర్వాత వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తారు. చట్టసభ సభ్యులు, సంస్థలతో సంబంధం ఉన్న వ్యక్తులతో సమావేశాలు నిర్వహిస్తారు. రాహుల్ గాంధీ తన వారం రోజుల అమెరికా పర్యటనలో భారతీయ అమెరికన్లను కూడా ఉద్దేశించి ప్రసంగిస్తారు. జూన్ 4న న్యూయార్క్ కార్యక్రమంతో రాహుల్ పర్యటన ముగుస్తుంది.







నిరుపేదలకు ఇంటి స్థలాలు : తహసీల్దార్ వాసంతి

భీమారం : ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తహసీల్దార్ వాసంతి తెలిపారు. గురువారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరెపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 41లోని ప్రభుత్వ భూమిని ఇండ్లులేని నిరుపేదల ఇంటి స్థలం కోసం 75గజాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం గతంలో ఎలాంటి ప్రభుత్వ లబ్ధి పొందని వారిని అర్హులను ఎంపిక చేస్తామన్నారు. దరఖాస్తుదారులు స్థానికులై ఉండి సొంత ఇల్లు లేనివారు వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 2, 3 తేదీలలో స్వీకరిస్తామని పేర్కొన్నారు.



క్యాస సంతోష్‌కు హరిత పురస్కారం

నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

పట్టణానికి చెందిన కవి, రచయిత, ఉపాధ్యాయుడు క్యాస సంతోష్‌కు హరిత కవిత పురస్కారం దక్కింది. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రవ్వ శ్రీహరి గుమ్మన్నగారి బాల శ్రీనివాసమూర్తి స్మారక ప్రాంగణం లహరి ఇంటర్నేషనల్ హోటల్లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాసనమండలి సభ్యురాలు, భారత జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత ముఖ్యఅతిథిగా హాజరై సాహితీ పురస్కారాలు అందజేశారు. హరిత పురస్కారం అందుకున్న క్యాస సంతోష్‌ను పలువురు అభినందించారు.



దశాబ్ది నిండగ.. స్వరాష్ట్ర పండుగ..!

- నేటి నుంచి 21 రోజుల పాటు ఉత్సవాలు
- ఘనంగా నిర్వహించాలని ఉన్నతాధికారుల ఆదేశం
- శాఖల వారీగా రోజువారీ కార్యకలాపాలపై దిశా నిర్దేశం
- నేటి ఆవిర్భావ దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

స్వరాష్ట్రం సాధించి పదేండ్లు కావచ్చిన తరుణంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దశాబ్ది సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమైంది. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించే ఆవిర్భావ వేడుకకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేశారు. శనివారం నుంచి ఈ నెల 22వ తేదీ వరకు 21 రోజుల పాటు చేపట్టే కార్యాచరణను అధికారులు సిద్ధం చేశారు. ఇది వరకే ఆయా శాఖల వారీగా సమీక్ష నిర్వహించి ఉత్సవాల నిర్వహణపై దిశానిర్దేశం చేశారు.గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి ఈ.శ్రీధర్, జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఈ ఉత్సవాల నిర్వహణపై వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు మమేకమై ఈ ఉత్సవాలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు.



క్షేత్రస్థాయిలో సంబరాలు

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఏర్పడిన ప్రభుత్వంలో తొమ్మిదేండ్ల పాటు జరిగిన రాష్ట్రంలో, జిల్లాలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయనున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయనున్నారు. 22 రోజుల పాటు గ్రామాలు, మండల, నియోజకవర్గ కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలో నిర్వహించాల్సిన కార్యక్రమాల కార్యాచరణ రూపొందించారు. తొలి రోజున జిల్లా కేంద్రాల్లో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించిన అనంతరం మరుసటి రోజు నుంచి క్షేత్రస్థాయిలో సంబరాలు నిర్వహించనున్నారు.



రోజువారీ ఉత్సవాల కార్యాచరణ

ఈ నెల 3వ తేదీన తెలంగాణ రైతు దినోత్సవాన్ని రైతువేదికల్లో నిర్వహించడం..వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని వివరించడం. ఈ నెల 4వ తేదీన పోలీసుశాఖ ఆధ్వర్యంలో సురక్షా దినోత్సవం, 5వ తేదీన విద్యుత్ రంగంలో సాధించిన విజయాలపై తెలంగాణ విద్యుత్తు విజయోత్సవం, 6వ తేదీన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, 7వ తేదీన సాగునీటి దినోత్సవం, 8వ తేదీన ఊరూరా చెరువుల పండుగ, 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం, 11వ తేదీన తెలంగాణ సాహిత్య దినోత్సవం, 12వ తేదీన తెలంగాణ రన్, 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం, 14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం, 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం, 16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం, 17న తెలంగాణ గిరిజనోత్సవం, 18న తెలంగాణ మంచి నీళ్ల పండుగ, 19న తెలంగాణ హరితోత్సవం, 20వ తేదీన తెలంగాణ విద్యాదినోత్సవం, 21న తెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం, 22వ తేదీన అమరుల సంస్మరణ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు.

అంబేద్కర్ మనువడి పర్యటన ఆనందదాయకం : ఎమ్మెల్యే రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ మనుమడు ప్రకాష్ అంబేద్కర్ పట్టణానికి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. గురువారం దుర్గం ట్రస్ట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 6 న అంబేద్కర్ మనువడు ప్రకాష్ అంబేద్కర్ జిల్లా కేంద్రానికి రావడం జిల్లా ప్రజలు చేసుకున్న అదృష్టమన్నారు. ఇటీవల హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని, దానికి సైతం ప్రకాష్ అంబేద్కర్ హాజరవ్వడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించిందన్నారు. సీఎం కేసీఆర్ అంబేద్కర్ సూచించిన అడుగు జాడల్లో నడుస్తూ అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తి ప్రకాష్ అంబేద్కర్ జిల్లాకి రావడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేగా వారికి సన్మానం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. కార్యక్రమానికి పెద్ద ఎత్తున జిల్లా ప్రజలు విచ్చేసి విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గం ట్రస్టు చైర్మన్ దుర్గం శేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, నాయకులు రాహుల్, బోర్లకుంట దీపక్, రత్నజాడే ప్రజ్ఞకుమార్, గంగారాం బోరేకర్, రామచంద్ర మహాత్మ, నాగ్ సేన్ మాన్కర్ పాల్గొన్నారు.

తెలంగాణ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-ఇచ్చోడ

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలను 22 రోజుల పాటు నిర్వహిస్తోందని ఎంపీడీఓ ఎంఎ సమద్, తహసీల్దార్ మోహన్‌సింగ్ అన్నారు. ఈ ఉత్సవాలను ప్రతి గ్రామంలో ప్రతివాడలో ఘనంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచ్‌లకు, ఎంపీటీసీ, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి దశాబ్ది ఉత్సవాలు నిర్వహనపై విధివిధానాలు తెలియజేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు, ఈఓ సూర్య ప్రకాష్, ఎంపీఓ రమేష్ పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-పెంబి

రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ నాయక్ అన్నారు. గురువారం పెంబి మండల కేంద్రంలోని ఆగ్రో రైతు సేవ కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వచ్చిన సబ్సిడీ జీలుగు విత్తనాలను ఎమ్మెల్యే రేఖనాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీలుగు పంటతో భూసారం పెరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూర్ణ చందర్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ పుప్పాల శంకర్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు సల్ల నరేందర్‌రెడ్డి, విలాస్, గాండ్ల శంకర్, టికజీ, అర్ రాజేందర్ ఉన్నారు.

హెల్త్ కార్డులు ఉన్న వారికి ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సీఎస్సీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో గురువారం హెల్త్ కార్డులు ఉన్నవారికి వైద్యులు పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సీబీపీ, ఆర్ఎఫ్‌టీ, ఎల్పీఐడి, ఎల్ఎఫ్‌టీ, టి3, టి4, టిఎస్‌హెచ్, సిఎ125, విటమిన్-డి, హెచ్‌బిఎ1సి, ఆర్బిఎస్, దృష్టి, వినికిడి, ఈసీజీ, బీపీ, పరీక్ష, పీఎఫ్‌టీ, యూరిన్ మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీకాంత్ డీసీ, వెంకట్, కళ్యాణి, సుధీర్ కుమార్, సుమలత, ప్రేమలత, శ్రీనివాస్, సాయిప్రసన్న పాల్గొన్నారు.

సర్పంచ్ బొడ్డు గంగన్నకు సన్మానం

నవతెలంగాణ-కడెం

సర్పంచ్ బొడ్డు గంగన్న తమ స్పందన స్వచ్ఛంద సంస్థ ద్వారా విశిష్ట సేవలు అందిస్తున్న నేపథ్యంలో గురువారం కడెం మండల విలేకరులు ఘనంగా సన్మానించారు. నచ్చన్ఎల్లాపూర్ సర్పంచ్ బొడ్డు గంగన్న దాదాపు పది సంవత్సరాలుగా స్పందన స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక ఉచిత సేవలు అందిస్తున్నారని అన్నారు. అందులో భాగంగా గత రెండు సంవత్సరాలుగా ఉచిత అంబలి సేవ కార్యక్రమం చేపట్టి రెండు సంవత్సరాల్లో రూ.8లక్షలు ఖర్చు చేసినట్టు పేర్కొన్నారు. మండల ప్రజలకు ఉచిత అంబలి కేంద్రాన్ని, చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలు అందిస్తున్నారు. వారు చేస్తున్న సామాజిక సేవను గుర్తించి విలేకరులు ఘనంగా సన్మానించారు. వారు ప్రజలకు మరిన్ని సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు రవీందర్, దశగౌడ్, వెంకటేష్, రాజేంధర్, రంజిత్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-తాంసి

దశాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని తాంసి, భీంపూర్ ఎంపీడీవోలు భూమయ్య, శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోలు మాట్లాడుతూ ఈ నెల రెండవ తేదీ నుండి 22వ వరకు 20 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఒక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యాలయాలను సర్వంగా సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించి కార్యక్రమాలు నిర్వహించుకోవాలని తెలిపారు. 2వ తేదీ శుక్రవారం జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసిలు సుధాకర్, రాజు, తహసిల్దార్ శ్రీదేవి పాల్గొన్నారు.

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్

- 24గంటల సరఫరాతో రైతులకు మేలు
- విద్యుత్‌శాఖ ఎస్ఈ సంపత్‌కుమార్

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నాం. వ్యవసాయానికి 24గంటల సరఫరాతో అన్నదాతలకు ఎంతో మేలు జరుగుతోందని జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కె.సంపత్‌కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న ప్రయోజనాలపై నవతెలంగాతో మాట్లాడారు.

మెరుగైన సేవలు అందిస్తున్నాం



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ రంగంలో సాధించిన ప్రగతి, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఈ నెల 5వ తేదీన ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జూన్ 2వ తేదీన ఉద్యోగుల కోసం యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు 101యూనిట్లలోపు, నాయిబ్రాహ్మణులు, రజకులకు 250యూనిట్లలోపు ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తోంది. ముఖ్యంగా కరెంటు కనెక్షన్ కోసం డీడీలు చెల్లించిన రైతులకు త్వరగా కనెక్షన్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం 24గంటల సరఫరాతో పంటల సాగుకు అనుకూలంగా ఉండటంతో రైతులకు మేలు జరుగుతోంది. గృహ అవసరాలతో పాటు పరిశ్రమలు, వాణిజ్య కేంద్రాలకు కూడా త్వరగా కనెక్షన్లు అందజేస్తున్నారు. గతం కంటే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత కరెంటు ఉత్పత్తిలో చాలా వరకు మెరుగయ్యాం. గతంలో వ్యవసాయ కనెక్షన్లు 19వేలు ఉండగా ప్రస్తుతం ఇవి 30వేల పెరిగాయి. ప్రస్తుతం జిల్లాలో అన్ని గ్రామాలకు కరెంటు సౌకర్యం ఉంది. ఉన్నతాధికారుల సూచనతో వినియోగదారులకు ఎప్పటికప్పుడు మెరుగైన సేవలు అందించేలా శాఖ తరపున అన్ని విధాలా కృషిచేస్తున్నామని వివరించారు.

బడిబాటను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

ఈ నెల 3 నుండి 17 వరకు ప్రభుత్వం నిర్ణయించిన బడిబాటలో ఉపాధ్యాయులంతా పాల్గొని జయప్రదం చేయాలని టిఎస్‌యూటీఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ స్వామి, వి అశోక్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడం కోసం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని, అందుకు ఉన్న ఆటంకాలను తొలగించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలని, ఏర్పడిన ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని తద్వారా పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.శ్యాం సుందర్, మండల నాయకులు బి.బాపురావ్, జ్ఞానోబా పాల్గొన్నారు.

బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దిలావర్‌పూర్

మాజీ ఎంఎల్ఏ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు గురువారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. మాజీ ఉపసర్పంచ్ తెడ్డు గోపాల్, వార్డు సభ్యులు కొప్పుల శ్రీనివాస్, చింతకింది మమత నవీన్ తదితర బీఆర్ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మహేశ్వర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరేష్ కుమార్, ఎంపీటీసీ దొడ్డికింది గంగవ్వ ముత్యంరెడ్డి, నాయకులు ఉమాశంకర్, పిసరి శైలేశ్వర్, కోడె ముత్యం, ఉద్దిరి సాయినాథ్, కుస్తపురం భూమేష్, గోపు రాకేష్, నిరంజన్ రెడ్డి, కొత్తిమీరి నడిపిముత్యం, కోడె రాజేశ్వర్, కొప్పుల సాయన్న పాల్గొన్నారు.

6న ఉమ్మడి జిల్లా మహాసభకు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-ఆదిలాబాద్అర్బన్

ఈ నెల 6న ఉమ్మడి జిల్లాలోని ఆసిఫాబాద్‌లో జరిగే బహిరంగ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఎంఎస్‌పి, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి రేగుంట కేశవరావు అన్నారు. గురువారం ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 3 నుంచి 12 వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే జిల్లా మహాసభల పర్యటనలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా మందకృష్ణ పర్యటనలు కొనసాగుతాయన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం 28 సంవత్సరాలుగా మాదిగ ఉప కులాలు ఎంతగానో ఉద్యమిస్తున్నా పాలకవర్గ పార్టీలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా అధికారంలోకి వచ్చినప్పుడు ఇంకోలా ప్రవర్తిస్తున్నాయని ఆరోపించారు. దానివల్ల మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలోకి వస్తే వంద రోజులలోగా వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి నేటికీ ఆ మాట నిలబెట్టుకోవడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వర్గీకరణపై బిజెపి ఇచ్చిన మాట నిలబెట్టుకొని ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ ఉమ్మడి జిల్లా మహాసభలో మందకృష్ణ మాదిగ వర్గీకరణ పోరాటాన్ని మరింత ఉధృతం చేసేలా దిశా నిర్దేశం చేయనున్నారని వివరించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మాదిగలు పెద్ద ఎత్తున మహా సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఎంఎస్పీ జిల్లా కోకన్వీనర్ కాంబ్లే బాలాజీ, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, జిల్లా కో కన్వీనర్ పాలెపు గణేష్, జిల్లపల్లి నవీన్, ఎంఎస్పి బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి దుబాక సుభాష్, జిల్లా సీనియర్ నాయకులు సిరిసిల్ల భూమయ్య, అన్నెల లస్మన్న, కళ్లేపల్లి రాజు, మచ్చ గంగయ్య, అన్నేల రమేష్ పాల్గొన్నారు.

జీ20 అవగాహన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఇచ్చోడ

మండల కేంద్రంలోని ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన సెంటర్ ఆవరణలో జీ 20 అవగాహన పోస్టర్‌ను జన శిక్షణ సంస్థ డైరెక్టర్ ఎం.శ్యామల అధ్యక్షతన సెంటర్ మహిళలతో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శ్యామల మాట్లాడుతూ ప్రపంచ దేశాల జీ20 సమావేశాలకు భారతదేశం అధ్యక్షతన వహించినందున దేశం అంతటా వివిధ మంత్రిత్వ శాఖల ఆధ్వర్యంలో 15 రోజులపాటు గ్రామాలలో మహిళలు, యువతీ యువకుల ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, వివిధ రకాల క్రీడాలు, జీ20 అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్థిక, సామాజిక సమానత్వ సాధన కోసం ఒకరికొకరు సహాయ సహకారాలు అందించుకోవడానికి ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ రాజన్న, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ సంతోష్, రాజు, టైలరింగ్ టీచర్ స్వప్న మహిళలు పాల్గొన్నారు.

కేసీఆర్ హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ ఆందోళన

- ఖాళీ కుర్చీతో నిరసన తెలిపేందుకు త్నించిన కాంగ్రెస్ నాయకులు
- అడ్డుకున్న పోలీసులు



నవతెలంగాణ-ఖానాపూర్ రూరల్

సార్వత్రిక ఎన్నిక సమయంలో ఖానాపూర్ వచ్చిన సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొరికేని దయానంద్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. తెలంగాణ చౌరస్తాలో ఖాళీ కుర్చీ వేసి నిరసన తెలిపేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ నాయకులను ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో పోలీసులు అడ్డుకున్నారు. ట్రాఫిక్ ఇబ్బంది కలుగుతుందని రోడ్డుపైన నిరసన తెలిపేందుకు అనుమతి లేదని వాదించడంతో కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు పోలీసులు బీఆర్ఎస్ పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. శాంతియుత వాతావరణంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన కాంగ్రెస్ పార్టీని అడ్డుకోవడం పోలీసులకు ఏమాత్రం సరికాదన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల్లా ప్రవర్తిస్తున్న పోలీసుల తీరును కాంగ్రెస్ తప్పు పట్టింది. అనంతరం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొనికేని దయానంద్ మాట్లాడారు. రెండోసారి 2018 సంవత్సరంలో ఎన్నికల సమయంలో ప్రచార నిమిత్తం ఖానాపూర్ వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, మొట్టమొదటిసారిగా నిర్మల్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ఈ నెల 4వ తేదీన వస్తున్న కెసిఆర్ పర్యటనకు నిరసనగా తాము శాంతియుత వాతావరణంలో నిరసన తెలుపుతున్నప్పటికీ పోలీసులు అడ్డుకోవడం ఏమాత్రం సరికాదని పేర్కొన్నారు. సదర్‌మాట్ ప్రత్యేక కాలువ సమస్యతో పాటు ఖానాపూర్ డివిజన్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల తదితర సమస్యలను పరిష్కరిస్తామని స్వయంగా కేసీఆర్ ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పోలీసులు కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చేసుకోవడంతో కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ పాషా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిన్నం సత్యం, పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు యూసుఫ్‌ఖాన్, తోట సత్యం మడిగెల గంగాధర్, జంగిలి శంకర్, అమానుల్లాఖాన్, ధోనికేని సాగర్, పంబాల రాజన్న, మల్లేష్, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్సీఆర్‌పీ పరీక్షను రద్దు చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

ఎస్సీఆర్పి పరీక్షను వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు గోడం గణేష్ డిమాండ్ చేశారు. గురువారం సరస్వతి గెస్ట్ హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఈ నెల 6 న నిర్వహించనున్న ఎస్సీఆర్పి ఎగ్జామ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 41 మంది ఉమ్మడి జిల్లాలో ఉన్న ఎస్సీఆర్పీలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పరీక్ష రద్దు చేయని పక్షంలో జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. 2016 కమిషనర్ ఆర్డర్ ప్రకారంగా ఎస్సీఆర్పి వ్యవస్థ అనేది ఎన్ని సంవత్సరాలు చేయాలనే నిబంధన ఏమి లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని పద్ధతులను ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మాత్రం పరీక్షల పేరిట నిర్వహించడాన్ని తప్పు పట్టారు. పరీక్షలు ఆదివాసీ గిరిజన ఎస్సిఆర్పి మనోభావాలను కించపరిచేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 41 మంది ఎస్సీఆర్పిలు ఐటీడీఏ అధికారులు ఏ పని చెప్పినా రాత్రి పగలు అనే తేడా లేకుండా కష్టపడి పని చేశారని గుర్తు చేశారు. వారి సామర్థ్యానికి తగిన అవార్డులు, రివార్డులు కూడా ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. అలాంటి ఐటిడిఏ వ్యవస్థలో పనిచేసే అధికారులు కొంతమంది తప్పుడు నివేదికలు సమర్పించి ప్రాజెక్ట్ అధికారిని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ నాయకులు పెట్టి మనోజ్, పెందూర్ పుష్పరాణి, ఆత్రం గణపతి, గేడం రమేష్, మాధవి సంభజి, దుర్వ రాజారామ్, పెందూర్ తుకారం, గే డం చరణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మేదరి సంఘం నాయకులు



నవతెలంగాణ-ఆదిలాబాద్అర్బన్

ప్రభుత్వం చేతి వత్తి కులవృత్తులకు ప్రత్యేక గుర్తింపునిస్తు వారి జీవనోపాధికి లక్ష రూపాయలు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా మేదరి సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జోగు రామన్నను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. కులవృత్తులను తెలంగాణ ప్రభుత్వం మాత్రమే గుర్తించడం హర్షనీయమని సంఘ సభ్యులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి తాము అండగా ఉంటామని తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే జోగు రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కులవృత్తులను పట్టించుకోకుండా మరుగున పడేశాయని, కుల వృత్తుల కుటుంబాలలో ఆనందం వెల్లి విరిసేలా ఆర్థికంగా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేదరి సంఘం నాయకులు ఊరే గణేష్, సూర్య దశరథ్, బండారి వినోద్, నాయకులు బండారి సతీష్, పందిరి భూమన్న పాల్గొన్నారు.

దశాబ్ది వేడుకలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నార్నూర్

తెలంగాణ ప్రభుత్వం నేటితో నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకలను అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. గురువారం మండలకేంద్రం ఎంపీడీఓ కార్యాలయంలో సర్పంచులు ఎంపీటీసీ వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఆదేశించిన రోజువారీ ప్రణాళిక ప్రకారం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ కనక మొతుబాయి, వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, ఎంపీడీఓ రమేష్, తహసీల్దార్ మోతీరాం, మండల స్పెషల్ ఆఫీసర్, కోఆప్షన్ మెంబర్ దస్తగిర్ గ్రామ కార్యదర్శులతో పాటు వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

వృత్తి శిక్షణల ద్వారా ఆర్థిక అభివృద్ధి

నవతెలంగాణ-బజార్‌హత్నూర్



ప్రభుత్వ ప్రభుత్వేతర సంస్థల ద్వారా సంస్థల ద్వారా వృత్తి శిక్షణ కార్యక్రమాలు నేర్చుకోవడం వలన ఆర్థిక అభివృద్ధి సాధించి అభివృద్ధి చెందవచ్చని ఉపసర్పంచ్ చట్ల విలాస్ సూచించారు. జన శిక్షణ సంస్థ ద్వారా వృత్తి శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు గురువారం ఆయన సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. నేర్చుకున్న శిక్షణను కొనసాగించాలని సర్టిఫికెట్ల ద్వారా రుణ సదుపాయం పొంది మండలంలో షాపులను నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జన శిక్షణ సంస్థ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ వర్ని సంతోష్, ఫీల్డ్ ఆఫీసర్ రాజు, టీచర్లు రూప, రచన పాల్గొన్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి



నవతెలంగణ-ముథోల్

ఈనెల 4న నిర్మల్‌లో జరిగే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అఫ్రోజ్ ఖాన్ అన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ముధోల్‌లో గురువారం బీఆర్ఎస్ మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ కార్యకర్తలతో, సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభిమానులు, కార్యకర్తలను అధిక సంఖ్యలో తీసుకురావాలని సూచించారు. నిర్మల్ సభను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు అధ్యక్షుడు రాంరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మెన్ సురేందర్‌రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ ఖాలిద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పోతన్న యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, రవికిరణ్‌గౌడ్, మైసాజీ, అశోక్, బాబన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యం

- ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

బంగారు తెలంగాణ సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందని బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. మండలంలోని గంగాపూర్ గ్రామంలో రూ.10లక్షలతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. గత తొమ్మిదేండ్లలో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని వివరించారు. గంగాపూర్, రాంపూర్ గ్రామాల నుండి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు డబ్బు మేళాల మధ్య స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కానిందే రాజారాం, మహిళా మండల అధ్యక్షురాలు విద్యాసాగర, మండల నాయకులు లక్ష్మణ్, సాయి చైతన్య, వినోద్, కైలాస్, రాజేశ్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే పాఠశాలల అభివృద్ధి

నవతెలంగాణ-నార్నూర్

బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే పాఠశాలల అభివృద్ధి జరుగుతోందని జెడ్పీ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని భీంపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.50లక్షలతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సీఎం కేసీఆర్ తెలంగాణను అభివృద్ధి బాటలో, బంగారు తెలంగాణ దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో, వైస్ ఎంపీపీ చంద్ర శేఖర్, స్థానిక సర్పంచ్ విష్ణు రాథోడ్, పీఏసీఎస్ ఇన్‌ఛార్జి చైర్మెన్ సురేష్ ఆడే, ఎంపీటీసీ రేణుకా దిలిప్ మాహారాజ్, ఏఈ సునీల్ ఉన్నారు.

అగ్నిప్రమాదంలో కారు దగ్ధం

నవతెలంగాణ-ఇచ్చోడ

ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్న కారులో అకస్మికంగా మంటలు చెలరేగడంతో కారు దగ్ధం అయిన సంఘటన మండలంలోని ఇస్లాంనగర్ గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై గురువారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పహాద్, పారూఖీ అనే ఇద్దరు వ్యక్తులు నాగపూర్ నుండి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో మండలంలోని ఇస్లాంనగర్ జాతీయ రహదారిపై ఆకస్మికంగా కారులో మంటలు చెలరేగాయి. మంటలను గమనించిన డ్రైవర్ అప్రమత్తమై కారును రోడ్డు పక్కన ఆపి అందులో నుంచి ఇద్దరు వ్యక్తులు బయటకు దిగిపోవడంతో, క్షణంలో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీనితో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కానీ కారులో ఉన్న గృహ ఉపకరణాలైన ఎల్సీడి, మైక్రోవేవ్ పూర్తిగా దగ్ధం అయినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణం మండుటెండలు ఒక వైపు అయితే, అతి వేగం మరో కారణం కావచ్చని ఘటన స్థలంలో చూసిన వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

ప్రారంభమైన అడ్మిషన్‌లు

నవతెలంగాణ-దిలావర్‌పూర్



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మే 25 నుండి అడ్మిషన్లు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందగలరని కళాశాల ప్రిన్సిపల్ కె శంకర్ తెలిపారు. గురువారం కళాశాల అధ్యాపకులు దిలావర్‌పూర్, మాడెం గ్రామంలోని పదో తరగతి విద్యార్థులను కలిసి అడ్మిషన్లు చేసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో తరగతుల నిర్వహణ ఉంటుందని తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, గ్రూపులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పరిమిత సంఖ్యలో సీట్లు ఉన్నందున విద్యార్థులు త్వరితగతిన కళాశాలలో సంప్రదించి అడ్మిషన్లు పొందాలని తెలియజేశారు. జూన్ 31 వరకు 100 అడ్మిషన్లు పూర్తి కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవత ప్రతిష్టాపన

నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలోని ప్రధాన చౌక్‌లో వీడీసీ ఆధ్వర్యంలో గురువారం వేదపండితుల మధ్య ఊరడమ్మ విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున మంగళ హారతులతో, బాజా భజంత్రీలతో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో, మహిళలు పాల్గొన్నారు. అనంతరం స్థాన ప్రతిష్ఠ, హోమం నిర్వహించారు. ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేందర్, వీడీసీ అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, ఉపాధ్యక్షుడు ఆనందరావు పటేల్, కార్యదర్శి నారాయణ, కోశాధికారి మేత్రి సాయినాథ్, సంయుక్త కార్యదర్శి పోశెట్టి, ఎంపీటీసీ దేవోజి భూమేష్, మాజీ సర్పంచ్ అనిల్, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఎంపీ సోయం రాజ్యాంగాన్ని ధిక్కరించడం తగదు..!

- రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పాలని సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



ఆదివాసులను మతమార్పిడులకు పాల్పడే వారి గుండెల్లో బుల్లెట్లు దింపుతానంటూ ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావు ఇటీవల చేసిన వ్యాఖ్యలను సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. గురువారం ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించే ప్రతి పౌరుడు ఎంపీ సోయం బాపురావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలని కోరారు. ఏ రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటానని ఎంపీ సోయం బాపురావు ప్రమాణం చేసి గెలిచాడో నేడు అదే రాజ్యాంగాన్ని ధిక్కరిస్తూ చట్టాన్ని తన చేతిలోకి తీసుకుంటానని బాహటంగానే చెప్పడాన్ని తప్పుపట్టారు. ఒక వర్గం వ్యక్తులను కాల్చి చంపుతానని బహిరంగంగా ప్రకటించడం రాజ్యాంగ ధిక్కరణే అవుతుందని అన్నారు. ఎంపీ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని సీపీఐ(ఎం) పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బలవంతపు మతమార్పిడులను అందరూ వ్యతిరేకిస్తారని, అయితే చట్ట వ్యతిరేకంగా ఎక్కడైనా బలవంతపు మతమార్పిడి జరిగితే పోలీసులకు ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించాల్సిన ఎంపినే చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటాననడం సంఘ విద్రోహశక్తులను ప్రోత్సహించడమే అవుతుందన్నారు. ఎంపీ మాటలు నమ్మి అమాయక గిరిజనులు ఎక్కడైనా అలాంటి చర్యలకు పాల్పడితే దానికి ఎంపీ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. దేశంలోని ప్రజలందరికీ అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే అనుసరణీయమని, మనువాదుల పంచన చేరిన సోయం బాపురావు రాజ్యాంగాన్నే దిక్కరిస్తానంటే కుదరదని హెచ్చరించారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం దేశంలో అమలయితేనే గిరిజన బిడ్డలకు సామాజిక న్యాయం జరుగుతుందని అన్నారు. మనువాదులు కోరుకుంటున్నట్టుగా మనుస్మృతి రాజ్యం చేస్తే గిరిజన హక్కులు కాలరాయబడతాయన్న సత్యం ఎంపీ తెలుసుకోవాలని అన్నారు. ప్రస్తుతం మణిపూర్‌లో నిప్పు రాజేసిన బీజేపీ, ఇక్కడ కూడా అదే నిప్పును రాజేసే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఎంపీ ఎన్నికల ముందు చేసిన పోరాటాలను, వాగ్దానాలను విస్మరించి మరో కొత్త డ్రామాకు తెరలేపారని అన్నారు. రాజ్యాంగాన్ని దిక్కరించి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటానంటూ మాట్లాడిన ఎంపీ వ్యాఖ్యలు సరైనవి కాదని అన్నారు. సుప్రీం కోర్టు సూచించినట్టు రెచ్చగొట్టే వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. అమాయక యువత, ఆదివాసులు రెచ్చగొట్టే వ్యాఖ్యల వెనుక అంతర్లీనంగా దాగివున్న రాజకీయ అవకాశ వాదాన్ని గ్రహించాలని హితవు పలికారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, మంజుల పాల్గొన్నారు.

దశాబ్ది వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- గిరిజన సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీధర్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి ఇ.శ్రీధర్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ జూన్-2 నుంచి 22 వరకు ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేలా ప్రణాళికతో సాగాలన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సాగి పండగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలు నిర్వహించాలన్నారు. రైతు దినోత్సవం, ఊరూరా చెరువుల పండుగ, సంక్షేమ సంబురాలు, విద్యుత్ విజయోత్సవం, పల్లె, పట్టణ ప్రగతి, తెలంగాణ రన్, మహిళా దినోత్సవం వంటి కార్యక్రమాలకు అధిక సంఖ్యలో ప్రజలు హాజరు కానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేక అధికారులను నియమించామని అన్నారు. అందరి భాగస్వామ్యంతో ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు. మొదట జిల్లాకు వచ్చిన ప్రత్యేక కార్యదర్శికి పుష్పగుచ్ఛం అందించి కలెక్టర్ స్వాగతం పలికారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. నటరాజ్, జిల్లా అటవీశాఖ అధికారి రాజశేఖర్, శిక్షణ సహాయ కలెక్టర్లు శ్రీజ, వికాస్ మహతో, ఎఎస్పీ శ్రీనివాస్‌రావ్, ఆర్డీఓలు రాథోడ్ రమేష్, సురేష్, అన్ని శాఖల అధికారు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

- జాతీయ, కార్మిక, రైతు ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్



రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను ప్రభుత్వ అనుబంధ రెజ్లర్ల సంఘం అధ్యక్షుడి పదవి నుంచి వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ జాతీయ, కార్మిక, రైతు, ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జాతీయ రహదారిపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మతో నిరసన చేపట్టారు. రెజ్లర్లపై లైంగిక దాడికి పాల్పడిన బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను రెజ్లర్ల సంఘం అధ్యక్షుడి పదవి నుండి తొలగించి, వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచ స్థాయిలో భారత గౌరవాన్ని తగ్గించేలా వ్యవహరించిన ఆయనను జైల్లో పెట్టి రెజ్లర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్, సీఐటీయూ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బి. ఆశన్న, ఏ.కిరణ్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌నారాయణ, బీఆర్ఎస్‌కేవీ జిల్లా నాయకులు అగ్గిమల స్వామి, ఐఎఫ్‌టీయూసీ జిల్లా నాయకులు జగన్, ఏఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు బండి దత్తాత్రి, చిలుక దేవిదాస్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూసం సచిన్, ఏఐవైఎఫ్ జిల్లా ఇన్‌చార్జ్ మెస్రం భాస్కర్, ఏఐకేఎస్ జిల్లా నాయకులు ఎండి ధాల్మియా పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం

- ఎమ్మెల్యే రేఖా నాయక్



నవతెలంగాణ-ఉట్నూర్

దశాబ్దాల కాలంగా జరగని అభివృద్ధి సీఎం కేసీఆర్ అయ్యాక అభివృద్ధి సాధ్యమవుతుందని రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే రేఖా నాయక్ అన్నారు. పల్లె పల్లె అనే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రేఖా నాయక్ గురువారం మండలంలోని సాలెవాడ(బి) గ్రామంలో పర్యటించారు. ఎమ్మెల్యే రాకతో గ్రామస్తులు స్వాగతం పలికారు. స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో గతంలో అనేక సమస్యలు రాజ్యామేలాయని బీఆర్ఎస్ ప్రభుత్వం గెలుపు అనంతరం గ్రామంలో సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తు వస్తున్నామన అన్నారు. ప్రస్తుతం గ్రామంలో విద్యుత్ సమస్య ఉందని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అధికారులు నూతనోత్సాహంతో విధులు నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. గ్రామంలోని ఇండ్ల మధ్యలో, వ్యవసాయ భూముల్లో విద్యుత్ స్తంభాలు, వైర్ల ఏర్పాటు వంటి సమస్యలు ఎదుర్కొంటున్నామని పలువురు రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విద్యుద్ఘాంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యేను కోరారు. త్వరలోనే వితంవులకు పెన్షన్, ఇండ్లు, దళితబంధుతో పాటుగా గిరిజనబంధును, పోడు భూములకు పట్టాలు అందించేందుకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఏజెన్సీలో అంటు వ్యాధులు, అనారోగ్యం బారిన పడి ఎందరో మృతి చెందారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత ప్రభుత్వ ఆస్పత్రుల భలోపేతం చేసి అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకుంటుందని అన్నారు. 4న నిర్మల్ జిల్లా కేంద్రానికి సీఎం కేసీఆర్ రానున్నరని మండలంలోని నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని అన్నారు. ఎమ్మెల్యే వెంట ఇంద్రవెల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ జాదవ్ శ్రీరామ్, ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, సర్పంచ్ మరప విజయ బాజీరావ్, పీఏసీఎస్ చైర్మెన్ ఎస్పీ రెడ్డి, నాయకులు ఆజీమొద్దిన్, దాసండ్ల ప్రభాకర్, జగ్జీవన్, సీతారాం ఉన్నారు.

రూ.కోట్లు ఖర్చు చేసిన తాగునీరు అందడం లేదు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు

నవతెలంగాణ-ఉట్నూర్



నియోజకవర్గంలో మారుమూల గ్రామాలతో పాటు మండల కేంద్రాలలో తాగునీరు అధించేందుకు మిషన్ భగీరథ ద్వారా రూ. కోట్లు ఖర్చు చేసిన నీరు రావడం లేదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వెడ్మ బొజ్జు అన్నారు. గురువారం మండలంలోని చాందూరి పరిధిలోని కేస్లాగూడ, దోబిగూడ గ్రామాలలో పర్యటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భొజ్జు మాట్లాడుతూ మిషన్ భగీరథ పేరుతో రూ.కోట్లు ఖర్చు చేసి ప్రజాధనం వృధా చేశారే తప్ప ఏ గ్రామానికి సరిగా తాగునీరు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగునీరు లేక ప్రజలు, పశువులు అనేక అవస్థలు పడతున్నా కనీసం స్థానిక ఎమ్మెల్యే గ్రామాల్లో వెళ్లి సమస్యలను పరిష్కరించకపోవడం బాధాకరమని అన్నారు. ఎమ్మెల్యే గ్రామాల్లో వస్తే మహిళలు బిందెలు పట్టుకుని అడ్డుకుంటే తప్ప నీటి సమస్య పరిష్కారం కాదని అన్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రతి సారి మరమ్మతులు ఉన్నాయని సమాధానమే చేపుతున్నారే తప్ప సమస్యకు పరిష్కారం చూపడం లేదని అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నీటి గోస కాంగ్రెస్ పోరు అనే నినాదంతో గ్రామాల్లో పర్యటన చేసి, నీటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి, వారి పక్షాన పోరాటాలు చేయాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూట రాజేశ్వర్, మైనార్టీ మండల అధ్యక్షుడు షేక్ సలీం, ఎస్సీ అధ్యక్షుడు అచ్చ దేవానంద్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు జైవంత్‌రావు, సీనియర్ నాయకులు బిరుదుల లాజర్, ఆత్రం మారుతి ఉన్నారు.

పుట్టిన రోజు సందర్భంగా హెల్మెట్ల పంపిణీ



నవతెలంగాణ-తాంసి

పుట్టినరోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు డాక్టర్ వన్నెల అశోక్ ఆదివాసీ గిరిజన గ్రామమైన లింగూడ గ్రామానికి చెందిన యువకులకు హెల్మెట్లను పంపిణీ చేసి హెల్మెట్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాల యువకులు మోటార్ సైకిల్‌పై వెళుతున్న తరుణంలో హెల్మెట్లు పెట్టుకొని కారణంగా ప్రమాద సమయంలో తలకు గాయాలై మృతి చెందిన సంఘటనలు ఎన్నో జరిగాయని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నా పుట్టిన రోజు సందర్భంగా నా చెల్లెలు నాకు హెల్మెట్‌ను ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో తాంసీ, భీంపూర్ మండలాల కార్యకర్తలు, నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్, గంగారెడ్డి, రాజబలి, రాజేశ్వర్, అన్నూ పటేల్, రామన్న యాదవ్, హన్మాండ్లు, వామన్‌రెడ్డి పలువురు ఉన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ పట్టణం అభివృద్ధి చేశామని, ఎమ్మెల్యే జోగు రామన్న ప్రజలను మభ్యపెడతున్నారని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. గురువారం పట్టణంలోని రణదీవేనగర్‌లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ అల్లూరి సంజీవరెడ్డి, సాజిద్ ఖాన్ ఇంటింటికి తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాల గురించి వివరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేసే కార్యక్రమాల గురించి తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి తమ అమూల్యమైన ఓటు వేసి ఈ సాధారణ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపెల్లి నగేష్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఖడే సంతోష్, జిల్లా ఓబీసీ సెల్ చైర్మెన్ అంబకంటి అశోక్, జిల్లా సేవాదళ్ చైర్మెన్ భేదోడ్కర్ మోతీరాం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సాయిచరణ్‌గౌడ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కాంబ్లీ శివాజీ, మాజీ పట్టణ అధ్యక్షుడు వసీంఖాన్, మావల మండల సీనియర్ నాయకులు గౌస్, జాకీర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదిక్, సీనియర్ నాయకులు రాజేశ్వర్, తుడం వినోద్, నాయకులు ఉన్నారు.

తొమ్మిదేండ్ల బీజేపీ పాలన ఉత్సవాలు

- మే 30 నుండి ఇంటింటికి బీజేపీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సమర్థవంతంగా బీజేపీ 9 ఏండ్ల పాలన పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ ప్రారంభించినున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల్ శంకర్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అవినీతిపరుల కబంధహస్తాల నుండి దేశాన్ని విడిపించి, 9 ఏండ్ల సమర్థపాలన పూర్తయిన సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. భారతదేశం నేడు ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదగడానికి నరేంద్ర మోడీ పాలనే కారణమని అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ ప్రజల కోసం చేపట్టిన ప్రతి ఒక్క కార్యక్రమాన్ని సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ప్రతి కార్యకర్త కనీసం 20 ఇండ్లకు వెళ్లి ప్రచారం చేపట్టాలని అన్నారు. ఈ మహాజన్ సంపర్క్ అభియాన్ మే 30వ తేదీ నుండి జూన్ 30వ తేదీ వరకు నెల రోజులపాటు కొనసాగుతుందని అన్నారు. ఈ అబియాన్‌కు సంబంధించి షెడ్యూల్ ను నాయకులకు కార్యకర్తలకు త్వరలో అందజేస్తామని అన్నారు. త్వరలో జాతీయ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. సమావేశంలో జిల్లా నాయకులు అధినాథ్, మయూర్ చంద్ర, దినేష్ మటోలియా, జోగు రవి, లోక ప్రవీణ్‌రెడ్డి, రఘుపతి, చిలుకూరి జ్యోతిరెడ్డి, రాజేష్, సూర్య కార్యకర్తలు పాల్గొన్నారు.

శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ

నవతెలంగాణ-ఖానాపూర్‌టౌన్

మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటు కోసం గురువారం భూమిపూజ చేశారు. గ్రామస్తులందరి సహకారంతో విగ్రహం ఏర్పాటు చేయనున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెప్పాల వెంకట్‌రాజం, వెంకాగౌడ్, జంగిలి శంకర్, హరీష్, వెంకట్ రాములు, రాజేందర్, మహేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో దశాబ్ది ఏర్పాట్లు

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

ఆదిలాబాద్, మావల మండల కేంద్రాలతో పాటు ఆయా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల్లో, గ్రామపంచాయతీల్లో గురువారం జూన్-2 తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆదిలాబాద్, మావల ఎంపీడీఓలు అరుణ, లక్ష్మీకాంత్ తెలిపారు. అదేవిధంగా తహసీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తహసీల్దార్ శివరాజ్, ఇమ్రాన్ ఖాన్ పటాన్ తెలియజేశారు.

www.navatelangana.com
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
శుక్రవారం 02 జూన్ 2023

కాసిపేట-2 గనిపై శ్రమశక్తి అవార్డ్ గ్రహీతలకు సన్మానం

నవతెలంగాణ-కాసిపేట



కాసిపేట-2 గనిపై టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ కారుకురి తిరుపతి ఆధ్వర్యంలో శ్రమశక్తి అవార్డ్ గ్రహీత ఒడ్నాల రాజన్న, సీవీ.రమణా,పెండ్రి రాజిరెడ్డి, శంకర్‌రావులను గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికాల సంపత్, శాంతిఖని ఫిట్ సెక్రటరీ దాసరి శ్రీనివాస్, టీబీజీకేఎస్ సెఫ్టీ అండ్ మైన్స్ కమిటీ మెంబర్‌లు రాజేందర్, పిరిసింగుల రాజు, కొత్తపల్లి ఉదయ్, గణపతి, తిరుపతి, యువ నాయకులు సారంగపాణి, పెర్క కమలాకర్ చీంతం రవికిరణ్, పోషం పాల్గొన్నారు.

ఇంటర్‌మీడియట్ అడ్మిషన్స్ ప్రారంభం

నవతెలంగాణ-మందమర్రి

మందమర్రి మోడల్ స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకున్న 321 మంది అభ్యర్థుల మెరిట్, స్థానికత, రిజర్వేషన్ ఆధారంగా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులకు ఎంపికైన విద్యార్థుల జాబితా పాఠశాల నోటీసు బోర్డుపై ఉంచబడినదని కళాశాల ప్రిన్సిపాల్ జయకృష్ణ రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు దరఖాస్తు ఫారం, ఆధార్ కార్డ్, కుల ధృవీకరణ పత్రం, ఎస్ఎస్సి మెమో, బోనోఫైడ్ జిరాక్స్ పత్రాలతో పాటు ఒరిజినల్ టీసీ, రెండు పాస్ ఫోటోలను జూన్ 3 నుండి జూన్ 8 లోపు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పాఠశాలలో అందచేసి అడ్మిషన్ నిర్ధారణ చేసుకోవాలని, సమయానికి రానియెడల సమర్పించిన పత్రాలు సరైనవి కావని నిరూపితమైతే వారి అడ్మిషన్ రద్దు చేసి మెరిట్ ప్రకారం తదుపరి విద్యార్థికి అడ్మిషన్ కల్పించబడుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

మహిళపై గొడ్డలితో దాడి



నవతెలంగాణ-హాజీపూర్

మహిళ పై గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన గుడిపేట్ లో చోటు చేసుకుంది. ఇంటి హద్దు గోడ నిర్మాణం ఇరు కుటుంబాల మధ్య పెద్ద గొడవ జరిగింది. ఈ వివాదంలో ఒక్కసారిగా జరిగిన గొడ్డలి దాడిలో మహిళ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామంలోని దుబ్బగూడెంకు చెందిన గోళ్ల శంకరయ్య, గోళ్ల లక్ష్మినారాయణ ఇరువురు సోదరులు. గత కొంత కాలంగా వీరి ఇంటి మధ్య హద్దు గోడ నిర్మాణం వివాదస్పదంగా మారుతూ వస్తోంది. అయితే గురువారం ఇరువురి ఇంటి మధ్య హద్దుల మేరకు గోళ్ల శంకరయ్య హద్దుగోడ నిర్మాణం ప్రారంభించాడు. దీంతో హద్దుగోడ ఇష్టారాజ్యంగా కడుతున్నారంటూ లక్ష్మినారాయణ వివాదానికి దిగాడు. దీంతో ఇరువురి మధ్య జరిగిన వివాదం గొడవకు దారితీయడంతో మాటామాటా పెరిగింది. శంకరయ్య భార్య బుచ్చమ్మ కూడా తన భర్తపైకి ఎందుకు గొడవకు దిగుతున్నావంటూ మందలించడంతో కోపోద్రేకుడైన లక్ష్మినారాయణ ఒక్కసారిగా పక్కనే ఉన్న గొడ్డలితో బుచ్చమ్మపై దాడికి దిగాడు. ఈ దాడిలో బుచ్చమ్మ తలకు గాయాలు కాగా తీవ్ర రక్తస్రావం జరిగింది. వెంటనే మంచిర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స అందించి పరిస్థితి విషమంగానే ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

అందుబాటులో పచ్చిరొట్ట, జీలుక విత్తనాలు

నవతెలంగాణ-కోటపల్లి

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట, జీలుక విత్తనాలు రైతులకు సబ్సిడీ రూపంలో అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ తెలిపారు. పచ్చిరొట్ట 30 కిలోల బ్యాగు పూర్తి ధర రూ.2407 కాగా రైతులకు సబ్సిడీ రూ.1564 పోనూ రూ.843 వస్తుందని అన్నారు. ఒక బ్యాగు 30 కిలోల బరువుతో రెండున్నర ఎకరాల వరకు వేసుకోవచ్చని అన్నారు. రైతులకు ఈ విత్తనాలు అందుబాటులో ఉంటాయని కావలసినవారు వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా కొత్తగా రైతుబంధు దరఖాస్తు చేసుకునేవారు, ఇదివరకు రైతుబంధు దరఖాస్తు చేసుకోని వారు వెంటనే రైతుబంధు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు ఫారం, పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్, తీసుకొని క్లస్టర్ ఏఈఓ వద్ద నమోదు చేసుకోవాలని ఏఓ మహేందర్ అన్నారు.

49వ వారం కొనసాగిన అన్నదానం

నవతెలంగాణ-భీమిని

మండల కేంద్రంలో భీమిని ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ సౌజన్యంతో శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి గురువారం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 49వ వారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రామ సేవా సమితి అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు సుదర్శన్ గౌడ్, ముక్తేశ్వర్, సత్యనారాయణగౌడ్, రవి కుమార్, మారుతి, నవీన్ పాల్గొన్నారు.

కుమ్మరి నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం అందించాలి

నవతెలంగాణ-జన్నారం

కుమ్మరి కులంలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా ఉన్న కుమ్మరి యువతకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని కుమ్మరి సంఘం మంచిర్యాల జిల్లా కార్యదర్శి ఎగుడు భూమన్న అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరులతో మాట్లాడారు. కుమ్మరి చేతివృత్తిదారులకు కేసీఆర్ రూ.లక్షలు వరకు ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. అలాగే కుమ్మర వృత్తిదారులకు ఇవ్వాలని కోరారు. చిన్న పరిశ్రమల ఏర్పాటుతో ఆర్థికంగా అభివృద్ధి సాధించేవిదంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు, రాష్ట్ర నాయకులు కోడూరు చంద్రయ్య, మండల అధ్యక్షులు కోడూరి సత్తన్న, ఉప్పులేటి అంజన్న భూమన్న, దుంపటి మురళి, అంజన్న, గంగన్న, పోషన్న పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల్లో సంబరంగా నిర్వహించాలని ఇన్‌ఛార్జి ఎంపీడీఓ గౌరీశంకర్ సూచించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చీపురు శెట్టి శంకర్ అధ్యక్షతన తెలంగాణ అవతరణ సంబరాల నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణ సంబరాలను నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోని కార్యదర్శులు, రైతు వేదికల వద్ద ఏఈఓలు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు స్వదేశీశర్మ, తహసీల్దార్ మునావర్ షరీఫ్, ఏపీఎం ముక్తేశ్వర్, ఏఈ రవికుమార్, వైద్యాధికారి కౌసర్, సీడీపీఓ సురేఖ, ఏఓ రామకృష్ణ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల విద్యార్థి హఠాణ్మరణం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఈ విద్యా సంవత్సరం తొమ్మిదవ తరగతి చదువుకున్న దుర్గం ఉదయ్ కిరణ్ తన స్వగ్రామం ఉల్లిపిట్టలో గురువారం ఉదయం హఠాత్తుగా మరణించగా, విషయం తెలుసుకున్న సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల/ కళాశాల తరఫున తక్షణ సహాయంగా రూ.10 వేల ఉల్లిపిట్ట గ్రామానికి వెళ్ళి కళాశాల సిబ్బంది విద్యార్థి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేసు ఉపేందర్, పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడు దుర్గం వామన్, స్వేరో చునార్కర్ చైతన్య అధ్యాపకులు కోసరి మహేష్, సంతోష్ స్వామిలు పాల్గొన్నారు.

కళాశాలల్లో దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

ఆసిఫాబాద్ : ఈ నెల 2 నుండి 22 వరకు జిల్లాలోని ఇంటర్మీడియేట్ కళాశాలల్లో "తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు" ఘనంగా నిర్వహించాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం ఇంటర్ విద్య జిల్లా కార్యాలయం నుండి ప్రభుత్వ, ప్రైవేట్, ప్రభుత్వ రంగ కళాశాలల యాజమాన్యాలతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2న అవతరణ దినోత్సవం, 3వ తేదీన వ్యాసరచన పోటీ , 5వ తేదీన వక్తృత్వ పోటీ, 6న పాటల పోటీ, 7న జానపద నృత్య పోటీ, 8న పెయింటింగ్, రంగోళీ పోటీలు నిర్వహించాలని ఆదేశించారు. 19న తెలంగణ హరితహారంలో భాగంగా విస్తృతంగా మొక్కల నాటాలన్నారు. 20న "తెలంగాణ విద్య దినోత్సవం"లో భాగంగా పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేయాలని, ఉచిత పాఠ్యపుస్తకాలు, దశాబ్ద కాలంగా సాధించిన ఉచిత విద్యా ఫలాల గూర్చి చర్చించాలని తెలిపారు. అన్ని కళాశాలల్లో ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలని సంబంధిత తేదీలో అధికారులకు తగు నివేదికలు పంపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని కళాశాలల సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏల సమ్మె తాత్కాలిక విరమణ

నవతెలంగాణ-కాగజ్‌నగర్



ఐకేపీ వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలనే తదితర డిమాండ్లతో గత 44 రోజులుగా చేస్తున్న సమ్మెను తాత్కాలికంగా విరమిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక సమ్మె శిబిరం వద్ద ఆయన ఐకేపీ వీఓఏలతో మాట్లాడారు. వీఓఏల సంఘం రాష్ట్ర నాయకుల బృందం హైదరాబాద్‌లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో చర్చలు జరిపారని, ఆ చర్చలలో మంత్రి తమకు కొంత సమయం ఇస్తే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా సమ్మెను విరమిస్తున్నట్లు తెలిపారు. కనీస వేతనాల పెంపు, సెర్ప్ నుండి గుర్తింపు కార్డుల, గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతీ నెలా వేతనాల చెల్లింపు, అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతులు తదితర అంశాలపై మంత్రితో చర్చించినట్లు తెలిపారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో ఐకేపీ వీఓఏల పాత్ర కీలకం కాబట్టి, మంత్రి సూచన మేరకు శుక్రవారం నుండి వీఓఏలు విధుల్లో చేరాలని ఆయన సూచించారు. 44 రోజులు సమ్మె చేపట్టిన వీఓఏలు, వారికి సహకరించిన ప్రతీ ఒక్కరికి సీఐటీయూ జిల్లా కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏల ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి, అంకన్న, వనిత, శ్రీలత, సునీత పాల్గొన్నారు.

అన్ని వర్గాలు ఏకమైతేనే రాష్ట్రం సిద్ధించింది

- కేసీఆర్ నాయకత్వానికి కేంద్రం తలొగ్గింది
- అభివృద్ధే పరమావధిగా ముందుకు సాగుతున్నాం
- ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

నవతెలంగాణ-కోటపల్లి



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి తొమ్మిది సంవత్సరాలు గడిచి పదేండ్లలోకి అడుగు పెడుతున్నాం. రాష్ట్రం ఊరికే రాలేదు అనేక వర్గాల రైతులు మొదలుకొని రాజకీయ నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు పోరాటాలు చేసి కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్నామని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. దశాబ్ది ఉత్సవాలు చేసుకుంటున్న సందర్భంగా నవతెలంగాణాతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. స్వరాష్ట్రం కోసం చేపట్టిన ఉద్యమాన్ని కేంద్ర ప్రభుత్వాలు అణిచివేసేందుకు కమిటీలు వేసి కాలయాపన చేసినా.. తెలంగాణ రాష్ట్రం ఇవ్వక తప్పలేదు. కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష వల్ల దిగివచ్చిన ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వాల్సి వచ్చింది. అనేక నాటకీయ పరిణామాల మధ్య ఉభయ సభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత జూన్ రెండవ తేదీన తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది.

నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా..

తెలంగాణ రాష్ట్రం మూల పరిణామ సిద్ధాంతం నీళ్ళు, నిధులు, నియామకాలతో రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం లాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించి రాష్ట్రంలో రైతులకు పంట పొలాలకు నీళ్ల ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. రైతులకు రైతుబంధు రైతు బీమా లాంటి బృహత్తర పథకాలను కేసీఆర్ నాయకత్వంలో ప్రవేశపెట్టి తెలంగాణ రైతులను రాజులను చేస్తున్నాడు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటగా సంతోషించిన వారు రైతులు నిరంతరం విద్యుత్తుతో బీడు భూములు పంట పొలాలుగా మార్చి రైతులే రాజులుగా, భూమి ఉన్న వాడే మహారాజుగా తెలంగాణ ప్రాంతంలో జీవిస్తున్నారు. రాష్ట్రం ఇస్తే ఎలా పరిపాలిస్తారు అనే ప్రశ్నను లేవనెత్తిన వారే ఎలా పాలించాలి అని దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూస్తోంది. గడిచిన తొమ్మిది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని చూసిన పక్క రాష్ట్రాలు సైతం తమ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని ప్రార్థిస్తున్నారంటే మన తెలంగాణ ఎంతగా అభివద్ధి చెందిందో అర్థం చేసుకోవాలి. 60 సంవత్సరాలలో లేని అభివృద్ధి ప్రజలలోని ఆనందం గడిచిన తొమ్మిది సంవత్సరాలలో కేసీఆర్ పరిపాలనలో జరిగింది. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రంలో చూస్తుంది అంటే కేసీఆర్ పరిపాలన విధానానికి నిదర్శనమని చెప్పు కోవచ్చు.

అన్ని విధాల చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి

గత పాలకులు అభివృద్ధి పరిచిన దాఖలా లేవు. ఏదో గెలిచామా అన్నా అహంకారంతో ప్రజలకు అందుబాటులో లేక అభివృద్ధిలో వెనక పడుతున్న నియోజకవర్గంగానే చూశారు. తప్ప నియోజకవర్గ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఎమ్మెల్యే ఎన్నికల్లో లేనిపోని వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసే వారు. 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత నియోజకవర్గాన్ని చూసి మనసు తరించిపోయింది. ఇక్కడ ఉన్న ప్రజల ప్రేమ అమోఘం ప్రజల ప్రేమ అభిమానం వల్లనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమైంది. కేసీఆర్ కృషితో చెన్నూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో పరుగులు పెట్టించాను. వేల కోట్ల నిధులను ప్రభుత్వం నుంచి ఒప్పించి తెచ్చి నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకున్నందుకు సంతోషంగా ఉంది. నా లక్ష్యమే ప్రజాసేవ నిరంతరం ప్రజలలో మమేకమై ఉంటూ ప్రజా అవసరాలను తీరుస్తూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడడమే నా ప్రథమ కర్తవ్యం. చెన్నూరు నియోజకవర్గానికి ఇంకా చేయవలసింది చాలా ఉంది. నియోజకవర్గం ను సిద్దిపేట లాగా అభివృద్ధి చేసినందుకు సంతోషంగా ఉంది.

బడిబాట ద్వారా పిల్లల నమోదు పెంచండి

- ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఈ నెల 3 నుండి 17 వరకు జిల్లాలో నిర్వహించే బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు నమోదు పెంచాలని నాణ్యమైన విద్యను అందించాలని ఆసిఫాబాద్ కలెక్టర్ బొర్కాడే హేమంత్ సహదేవరావు జిల్లా అధికారులను ఆదేశించారు. గురువారం తన ఛాంబర్‌లో విద్యాశాఖ, ఐసీడీఎస్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం మారుతున్న ప్రజల మనస్తత్వానికి అనుగుణంగా ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు నెలకొల్పాలన్నారు. నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరే అవకాశం ఉంటుందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. జిల్లాలో తక్కువ విద్యార్థుల నమోదు ప్రక్రియ ఉన్న పాఠశాలల గుర్తించి వాటిలో చేరే విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వాములను చేస్తూ ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను పెంచాలన్నారు. బాలిక విద్య ప్రాధాన్యతను తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో బాలబాలికలందర్ని పాఠశాలలో చేర్పించాలని చెప్పారు. ఐదు సంవత్సరాలు దాటిన ఏ ఒక్కరు కూడా బడి బయట ఉండకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అందంగా అలంకరించాలని సూచించారు. అలాగే ప్రత్యేక ర్యాలీ నిర్వహించి అందులో ఆయా గ్రామాల ప్రజలను కూడా భాగస్వాములను చేయాలన్నారు. కరపత్రాల ద్వారా ప్రత్యేకంగా ప్రచారం చేయాలన్నారు. ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులను గుర్తించే ప్రక్రియను చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి అశోక్ మాధ్యమిక విద్యాశాఖ అధికారి శ్రీధర్ సుమన్, బీసీ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ అభివృద్ధి అధికారి రబ్బాని, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని మణెమ్మ పాల్గొన్నారు.

అర్హత లేకుండా రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ పట్టణాలతో పాటు గ్రామాల్లో కొంతమంది వైద్యపరంగా ఎలాంటి అర్హతలు లేకుండానే రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నందున వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రయివేట్ ల్యాబ్ టెక్నిషియన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుర్కార్ మహేష్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని గువ్వలగూడలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యంపై ఎలాంటి శిక్షలు లేకుండానే కొంతమంది యువకులు ఆర్ఎంపీ, పీఎంపీలుగా చలామణి అవుతూ చికిత్సల పేరుతో వేలాది రూపాయలు బిల్లుల రూపేణా లాగుతున్నారని తెలిపారు. జిల్లాలోని పట్టణాలు, మండలంలోని గ్రామాల్లో ఎలాంటి అర్హతలు లేకుండానే కొంత మంది యువకులు రక్త పరీక్షల కేంద్రాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రధానంగా జిల్లాలోని కాగజ్‌నగర్ మండలంలోని ఉమ్మడి నజ్రూల్‌నగర్ పంచాయతీలోని పలు గ్రామాల్లో కొంత మంది నకిలీ ఆర్ఎంపీ, టెక్నిషియన్లుగా కొనసాగుతున్నందున సంబంధితాధికారులు సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమస్యపై స్పందించనట్లయితే మానవహక్కుల కమిషన్ ను ఆశ్రయించనున్నట్లు తెలిపారు.

సాహిత్య పురస్కారానికి దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న నిర్వహించే సాహిత్య దినోత్సవం పురస్కరించుకొని ఆసక్తిగల కవల నుంచి తమ స్వీయ కవితలను ఉత్తమ కవిత ఎంపిక కోసం స్వీయ కవితలను స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కవులు ఈ నెల 6వ తేదీ లోపు 20 వరుసలకు మించకుండా కవిత రాసి వ్యక్తిగత వివరాలను తెలియజేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని, ఆ కవితలు ఏ పత్రికలో గాని ఇతరత్రా మాధ్యమాల్లో గాని ప్రచురించబడలేదని ధ్రువీకరించాలని పేర్కొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

- షాపింగ్ కాంప్లెక్స్ తీర్మానాన్ని ఏకగ్రీవ ఆమోదం



నవతెలంగాణ-జైపూర్

మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. మండల పరిషత్ అధ్యక్షురాలు గోదారి రమాదేవి లక్ష్మణ్ అధ్యక్షతన గురువారం సభ్యులు సమావేశం నిర్వహించారు. మండల పరిధిలో ప్రభుత్వ పరంగా కొనసాగుతున్న పనుల నిర్వాహణ తీరును ఎంపీడీఓ సత్యనారాయణ సమావేశంలో వివరించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపీటీసీ రామటెంకి లింగస్వామి మండల పరిషత్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. గ్రామ పంచాయతీల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, నిర్వాహణ తీరుపై చర్చించిన అనంతరం మండల పరిధిలో దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలని మండల పరిషత్ అధ్యక్షురాలు గోదారి రమాదేవి లక్ష్మణ్ కోరారు. అదేవిధంగా దశాబ్ది ఉత్సవాల నిర్వాహణ తీరును డీఎల్‌పీఓ ప్రభాకర్‌రావు వివరించారు. సమావేశంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షుడు గుండు తిరుపతి, వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు ఎలక్ట్రీషియన్, వాటర్ మెన్, డ్రైవర్లు, స్లీపర్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీకాంత్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు దశల వారి పోరాటంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. పీఆర్సీ కమిటీ నిర్ణయించిన సాధారణ మొత్తాన్ని వేతనంగా చెల్లించాలన్నారు. అంతవరకు జీఓ నెంబర్ 60 ప్రకారం రూ.15,600 చెల్లించాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ప్రమాద బీమాగా రూ.10 లక్షలు ఇవ్వాలని, కార్మికులు ఎవరైనా మరణిస్తే దహన సంస్కారాలకు రూ.30000 ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాట్ల రాజు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ శంకర్, నక్క మల్లేష్, బొమ్మెన అశోక్, జగ్గారావు, నిరంజన్, నారాయణ, శంకర్ అజయ్, ప్రభాకర్, లక్ష్మణ్, వినోద్, ప్రభాకర్, అజయ్ పాల్గొన్నారు.

ఫాస్టర్లకు బేషరతుగా క్షమాపణచెప్పాలి



నవతెలంగాణ-జన్నారం

పాస్టర్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు సోయం బాపూరావు క్షమాపణ చెప్పాలని ఫాస్టర్ల సంఘం మండల కార్యదర్శి జీవన్ ప్రకాష్ అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఒక సభలో 12 మంది పాస్టర్లపై బుల్లెట్లు దింపుతామనటం సమంజసం కాదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఎవరు ఏ కులం లోనైనా ఏ మతంలోనైనా ఉండవచ్చు, మత స్వతంత్రపు హక్కు ఉంది కనుక ఏ మతానైనా స్వీకరించే హక్కు భారత దేశ పౌరులకు ఉంటుందన్నారు. ఒక ఎంపీ హోదాలో ఉండి ఇలా పాస్టర్లను బుల్లెట్ దింపుతామనడం ఎంతవరకు సమంజసం అన్నారు. వెంటనే ఎంపీ సోయం బాపూరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎంపీ సోయం బాపురావుపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, శాలెం రాజు, రామన్న, సంతోష్ రాజ్, శామ్యూల్, హేజ్ర, యేసు రత్నం దయాకర్, ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.

బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ

నవతెలంగాణ-రామకృష్ణాపూర్



ఎందరో బలి దానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని పట్టణ బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి కొండ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తెలంగాణ ప్రాంత వెనుకబాటును గుర్తించి కేసీఆర్ ఉధ్యమ కార్యచరణ రూపొందించటంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీని 2001 ఏప్రిల్ 21న స్థాపించాడని అన్నారు. నాటి నుంచి 2014 వరకు అనేక ఉద్యమాలు చేసి అనేకసార్లు ఎలక్షన్లో పాల్గొని అనేక రాజీనామాలు చేసి ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. ఎందరో మంది విద్యార్థుల బలిదానాలు చూసి చలించిన కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు పునుకున్నాడని గుర్తు చేశారు. ఆయన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా చేసిన పోరాట ఫలితంగానే సకలజనులు ఏకమయ్యారని అన్నారు. సకల జనుల సమ్మెతో సింగరేణి కార్మికులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ ఉద్యమంలో అప్పటి విద్యార్థి ఉద్యమ నాయకుడు బాల్క సుమన్ కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ అన్ని విద్యార్థి సంఘాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం సిద్ధించడంలో కీలకపాత్ర పోషించారన్నారు. ప్రస్తుతం బాల్క సుమన్ నాయకత్వంలో చెన్నూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ నియోజకవర్గ ప్రజకు దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ఆదర్శ కళాశాల ఇంటర్మీడియట్ ప్రవేశాల జాబితా విడుదల

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు సంబంధించిన ఎంపిక జాబితా విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ అబ్దుల్ ఖలీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్, రోస్టర్ ఆధారంగా గ్రూపుకు 40 మంది చొప్పున మొత్తం 160 మంది విద్యార్థులు ఎంపికయ్యారని, ఎంపికైన విద్యార్థులు ఈ నెల 3, 5 మరియు 6వ తేదీలలో ఒరిజినల్ ధృవ పత్రాలతో (టీసీ, బోనఫైడ్, పదవతరగతి మెమో, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, 2ఫోటోలు) పాటు 2 సెట్లు జిరాక్స్ కాపిలతో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. నిర్ణీత సమయంలోగా హాజరు కాని విద్యార్థుల అడ్మిషన్ రద్దు చేయబడుతుందని తెలిపారు. ఎంపిక జాబితాను కళాశాల నోటీసు బోర్డులో అందుబాటులో ఉంచామని, అదేవిధంగా 7వ తరగతిలో ఖాళీగా ఉన్న 1 సీటు, 10వ తరగతిలో ఖాళీగా ఉన్న 2 సీట్లకు ఎంపిక జాబితా విడుదల చేసినట్లు, ఎంపికైన విద్యార్థులు 5, 6వ తేదీలలో ధృవ పత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు.

ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు

వాంకిడి : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తహసీల్దార్ రెహిమొద్దీన్ గురువారం తెలిపారు. ఉదయం జెండా వందన కార్యక్రమంతో పాటు 21 రోజులు సంబరాలు నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్ని పతకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.